సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 8 । జనవరి । 2025 । పేజీలు : 19



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన సీపీ




4 లో

# మినీ మేడారం జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి




- పనులు నాణ్యతతో చేపట్టాలి
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు
- రాష్ట్ర మంత్రి సీతక్క
- ములుగులో ఆఫీసర్లతో రివ్యూ
- చల్వాయిలో మెగా జాబ్ మేళాకు హాజరు

2 లో



# మంథని నియోజకవర్గాన్ని సరస్వతి నిలయంగా మార్చడమే నా లక్ష్యం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కాటారం , జనవరి 07, మేజర్ సూర్య న్యూస్: మంథని నియోజకవర్గాన్ని సరస్వతి నిలయంగా మార్చడమే తమ లక్ష్యమని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ లో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మారుమూల గ్రామాల విద్యార్థులకు ఉన్నత, సాంకేతిక మిగతా 8లో..



విద్యార్థి మృతికి

## బాధ్యులు ఎవరు...?

హాస్టల్ యాజమాన్యందే తప్పు..!

ఆరోపణలు చేసిన విద్యార్థి సంఘాలు

పోస్ట్ మార్టం దగ్గర ఉద్రిక్తత

బస్సులో విద్యార్థి సంఘాల నాయకుల తరలింపు

2 లో

## రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసింది కేసీఆర్

ఖబడ్దార్ రేవంత్ రెడ్డి డైవర్షన్ చేసే పాలసీ మానుకో

నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కడియం మార్క్ సున్నా

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెడతారు

బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య



3 లో

## ఐనవోలు జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయండి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



5 లో

# మినీ మేడారం జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి



ములుగు ప్రతినిధి, జనవరి 7 ( మేజర్ న్యూస్ సూర్య ) : ఫిబ్రవరి 12 నుంచి 15వరకు జరుగనున్న మినీ మేడారం జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతీ పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహా జాతర సందర్భంగా జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. రానున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని మంగళవారం ములుగులోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, డీఎఫ్వో రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మినీ మేడం జాతరను పురస్కరించుకొని వారంరోజులుగా భక్తుల రాక పెరిగిందని, ఫిబ్రవరి మొదటి వారం నుండే భక్తుల తాకిడి అధికం కానున్న సందర్భంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారం జాతరకు వచ్చి అన్ని లింక్ రోడ్లను జనవరి 31లోగా పూర్తిచేయాలన్నారు. అమ్మవార్లను భక్తులు దర్శించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య లోపం జరగకుండా కార్మికులను ఏర్పాటు చేయాలని డీపీవోను ఆదేశించారు. ఐదు రోజులపాటు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. జంపన్న వాగు వద్ద మహిళా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక షెడ్లులు ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమయ్యే పనులను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ ఈఓ రాజేందర్, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా, ఐటీడీఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఏజెన్సీ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కోసం అటవీ అధికారులు సహకరించాలి రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే పట్టణాలు అభివృద్ధి చెందడమే కాదని, గ్రామాలలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం తాడ్వాయి మండలం కొడిశాల నుంచి పోచాపూర్(వి) వరకు రూ.4.10కోట్లతో, ఆర్అండ్బి రోడ్డు లింగాల నుండి బొల్లేపల్లి (వి) వరకు రూ.4.10కోట్లతో, ఆర్ అండ్ బి రోడ్ పోచాపూర్ నుంచి బందాల వరకు రూ.3.80 కోట్ల తో బీటీ రోడ్లు, పోచాపూర్ లోని మినీ గురుకులంలో రూ.40లక్షల నిధులతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి సీతక్క పీవో చిత్రా మిశ్రా, జిల్లా అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐటీడీఏల బలోపేతానికి నిర్ణయం తీసుకున్నారని, దీనిలో భాగంగా ఐటీడీఏల పరిధిలోని గ్రామాలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని తెలిపారు. అనంతరం పోచాపూర్ లోని మినీ గురుకులంలో విద్యార్థులతో కలసి నృత్యం చేశారు. అక్కడ విద్యార్థుల కొరకు మధ్యాహ్నం భోజనం తయారు చేస్తుండగా వంట గదిని మంత్రి పరిశీలించి మెనూ ప్రకారం రుచి కరమైన భోజనం పిల్లలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రమ్, పీఆర్ ఈ ఈ అజయ్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశం, డి పి ఓ దేవ్ రాజ్, ఆర్టీసీ డి ఎం జోత్స్న, ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, ఎంపి డి ఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ జాబ్ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలి.. : మంత్రి

జిల్లాలోని నిరుద్యోగ యువత ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన కొనసాగిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, అనేక కష్టాలు పడుతూనే పైకి ఎదగాలని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయిలో గల పీఎస్ఆర్ గార్డెన్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈజీఎంఎం సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సీజీఎం స్పెషల్ కమిషనర్ సీఈవో బి.షఫీ ఉల్లా, కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పలు కంపెనీల సహకారంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం



సంతోషకరంగా ఉందన్నారు. ఇదే తరహాలో గత సంవత్సరం జూలైలో జాబ్ మేళా నిర్వహించామని, జీవనోపాధి కోసం ప్రైవేటు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నిరుద్యోగులు కష్టపడాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే జిల్లా నుంచి 250మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారన్నారు. కొంతమంది నిరుద్యోగులు ఉద్యోగ వేటలో ఉంటూ వ్యవసాయం, వ్యాపార రంగాలపై దృష్టి సారిస్తున్నారని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల రుణాలను మంజూరు చేస్తోందన్నారు. ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన వారు నేడు అదే కంపెనీలకు సీఈఓగా కొనసాగుతున్నారని, వేతనాలు తక్కువ ఇస్తున్నారని నిరాశ చెందకుండా ముందుకు సాగాలన్నారు. తాను చిన్నతనం నుండే అనేక కష్టాలు ఇబ్బందులు పడి ఈ స్థాయికి ఎదిగానన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 800మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా మంగళవారం12,200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అవకాశాలు రాని వారు నిరాశ చెందకుండా పుస్తక పఠనం చేస్తూ వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. రానున్న రోజులలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వివిధ కంపెనీలలో సెలెక్ట్ అయిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ పత్రాలను మంత్రి అందచేశారు. కాగా, మెగా జాబ్ మేళాలో 48 కంపెనీలకు గాను 12,220 ఖాళీలు ఉండగా 11 కంపెనీలు మేళాలో పాల్గొన్నాయి. 1245మంది యువత ఉద్యోగాల కోసం తమ పేర్లు నమోదు చేసుకోగా 101మంది ఆఫర్ లెటర్ అందుకున్నట్లు అదికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీలకు చెందిన సీఈఓలు, అదనపు కలెక్టర్ ఇంచార్జ్ సంపత్ రావు, ఎల్ డీఎం జయప్రకాష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## లింగంపల్లి మైసమ్మ చెరువును నింపాలని ఎమ్మెల్యేకు వినతి



స్టేషన్ ఘనపూర్, (చిల్పూర్),జనవరి 7,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామ ఎగువ ప్రాంతమైన మల్కాపూర్ శివారు ,పీచర శివారు,గుండ్ల సాగరం శివారు అలాగే లింగంపల్లి శివారున గల మైసమ్మ చెరువును లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు నీరు నింపి గ్రామస్తుల సమస్యను తీర్చాలని కోరుతూ గ్రామ ప్రజలు మంగళవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చెరువు మత్తడి దిగువ వాగు గ్రావిటీ ద్వారా మల్కాపూర్ లో గల ఊర చెరువు, ఎర్రకుంటలునింపడం ద్వారా మల్కాపూర్ లో గల ఎగువ ప్రాంతానికి సుమారు 1000 ఎకరాలకు సాగు నీటి సౌకర్యాన్ని కల్పించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలేపెల్లి రంజిత్ రెడ్డి,గుర్రాల వెంకట్ రెడ్డి,నామాల మల్లేష్, పసుల వెంకటేష్,పెనుకుల రాజు,ఊరడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి కి బాధ్యులు ఎవరు...?

నర్సంపేట, జనవరి 7, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మండల సమీపంలోని జయముఖి కళాశాలలో బీ ఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి అవినాష్ రెడ్డి (20)సోమవారం సాయంత్రం విద్యుత్ షాక్ కి గురై చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోస్ట్ మార్టం దగ్గర ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా అవినాష్ రెడ్డి మృతి చెందాడని విద్యార్థి సంఘాలు ధర్నా చేపట్టారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల యాజమాన్యం పై కేసు పెట్టాలని, నష్టపరిహారంగా రూ.25లక్షలు ఇవ్వాలని కళాశాల విద్యార్థులతో కలిసి విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మృతుడి మిత్రుల కథనం ప్రకారం...ముగ్దుమ్ పురం గ్రామ సమీపాన గల జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్మల్ కి చెందిన అవినాష్ రెడ్డి బీ ఫార్మసీలో చేరాడు. నెల రోజుల కిందటే కాలేజి ఎదుట గల హాస్టల్ లో జాయిన్ అయ్యాడు. ప్రతీ రోజు హాస్టల్ కి కళాశాల క్యాంటీన్ నుండి భోజనం తీసుకువస్తున్నట్లు సమాచారం. క్యాంటీన్ నడిపే వ్యక్తి కొడుకు వివేక్ కాలేజి బయట హాస్టల్ ని నడుపుతున్నట్లు తెలుస్తోంది. సోమవారం సాయంత్రం 4 గంటలకు కాలేజి నుండి అవినాష్ తన మిత్రులతో కలిసి హాస్టల్ కి చేరుకున్నాడు. హాస్టల్ లో బోర్ వాటర్ ట్యాంక్ లోకి రావట్లేదని గమనించిన నిర్వాహకుడు వివేక్ అవినాష్ కి మోటార్ పని చేయట్లేదని ఓసారి చూడాలని చెప్పడంతో మోటార్ దగ్గరికి వెళ్ళాడు. అప్పటికీ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయడం మర్చిపోయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మోటార్ పైప్ సరిచేసే క్రమంలో అవినాష్ విద్యుత్ షాక్ కి గురయ్యాడు. స్పృహ కోల్పోయిన అవినాష్ ని వెంటనే ముగ్దుమ్ పురం లోని ఓ ఆర్.ఎం.పీ దగ్గరకు తీసుకెళ్లారు. అక్కడ నుండి నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలోనే అవినాష్ మృతి చెందాడు. మొదట నర్సంపేట ఆస్పత్రికి తీసుకెళ్తే అవినాష్ బతికే అవకాశం ఉండేదని కళాశాల మిత్రులు ఆరోపిస్తున్నారు.

### యాజమాన్యంపై విద్యార్థి సంఘాల ఫైర్...

కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే అవినాష్ మృతి చెందాడని విద్యార్థి సంఘాలు ఆరోపించారు. ఓ వైపు కళాశాల యాజమాన్యం మాత్రం



అది ప్రైవేట్ హాస్టల్ అని, దానికి కళాశాలకు సంబంధం లేదని అంటుండటం గమనార్హం. కాగా జయముఖి కళాశాల క్యాంటీన్ పేరుతో హాస్టల్ రసీదులు ఉన్నాయని, అది కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నడిచే హాస్టల్ అని విద్యార్థి సంఘాలు, కళాశాల విద్యార్థులు వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలో పోస్ట్ మార్టం దగ్గర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సంఘటాస్థలికి చేరుకున్న పోలీసులు విద్యార్థి సంఘాలను చెదరగొట్టారు. బస్సులో అందరినీ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

### కన్నీటి పర్యంతమైన వందలాది మంది విద్యార్థులు...

తమతో కలిసి చదువుతున్న తోటి విద్యార్థి క్షణాల వ్యవధిలో మృత్యువాత పడటం కళాశాల విద్యార్థులను శోకసంద్రంలో ముంచింది. కళాశాల సిబ్బంది సహా విద్యార్థులు నర్సంపేటలోని పోస్ట్ మార్టం దగ్గరికి చేరుకున్నారు. నిర్మల్ జిల్లా లోని తానురు మండలం ఎలివి గ్రామానికి చెందిన కొండలవాడి దత్తరెడ్డి, లక్ష్మి దంపతులకు అవినాష్ ఒక్కగానొక్క కొడుకు. అవినాష్ తండ్రికి ఇటీవలే పక్షవాతం వచ్చినట్లు సమాచారం. నిరుపేద కుటుంబానికి చెందిన అవినాష్ మృతితో అతని కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. తమకు బతుకుపై ఆశల్లేవని రోదిస్తుండటం అందరినీ కలచివేసింది.



### వివేకానంద జయంతి సందర్భంగా

## కోటగుళ్లలో స్వచ్ఛభారత్



గణపురం రూరల్ జనవరి 07 మేజర్ న్యూస్ సూర్య: వివేకానందుని జయంతిని పురస్కరించుకుని అఖిలభారత విద్యార్థి పరిషత్ గణపురం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాకతీయుల కలక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మోడల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధం సాంబరాజు మాట్లాడుతూ వివేకానందుని ఆశయ సాధన కోసం హిందూ ధర్మ రక్షణ కోసం స్వచ్ఛ దేవాలయం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. యువకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిసరాలను పరిశుభ్రత ఉంచుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు,టీకాలు అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు



వరంగల్ ప్రతినిధి జనవరి7 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ లోని చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే కార్యక్రమానికి వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు పాల్గొని వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు.సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలైన ముక్కు కారడము,అస్తమ,శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి ఎక్కువగా వచ్చే అవకాశముందన్నారు.కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు,వృద్ధులకు షెటర్స్, గ్లౌజెస్ ,దుప్పట్లు నిండుగా కప్పి చలికి గురి కాకుండా చూడాలని తెలిపారు. మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు,వ్యాధి నిరోధక టీకాలు,అందించాలని కోరారు. సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు ప్రజల కు అందించాలని తెలిపారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు.కొత్తగా వచ్చిన హెచ్ఎంపివి వైరస్ అంతా ప్రమాదకరం కాదని సాధారణ జలుబు జ్వరం లాగా వచ్చే లక్షణాలు కలిగి ఉంటుందని కాబట్టి ప్రజలు మాస్కులు ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ దిలీప్,డెమో అనిల్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసింది కేసీఆర్



**ఖబడ్దార్ రేవంత్ రెడ్డి డైవర్సన్ చేసే పాలసీ మానుకో**

**నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కడియం మార్క్ సున్నా**

**రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెడతారు**

**బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య**

స్టేషన్ ఘనపూర్, జనవరి7,మేజర్ న్యూస్(సూర్య): ఇరిగేషన్ గురించి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడం హాస్యాస్పదమని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రాజయ్య మాట్లాడారు. బీఆర్ ఎస్ పార్టీ టిక్కెట్టు మీద గెలిచి తన స్వార్థానికి కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ తరపున పోటీ చేయాలని సవాల్ విసిరారు. కడియం దేవాదుల సృష్టి కర్త కాదని దేవాదుల వ్యతిరేకి అని విమర్శించారు. నియోజకవర్గానికి బీఆర్ ఎస్ హయాంలోనే 100 పడకల ఆసుపత్రి మంజూరయిందని దాని పనులు ప్రారంభించకుండా అప్పట్లో అడ్డుపడ్డది కడియమని ఆరోపించారు.104 కోట్లతో నిధులతో ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు పీచర వద్ద కేటీఆర్ చేత పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.రేవంత్ రెడ్డితో అక్రమ సంబంధం పెట్టుకుని ఎమ్మెల్యే గా గెలిచి పార్టీకి రాజీనామా చేయకుండా స్వార్థంతో తన బిడ్డ రాజకీయం కోసం కాంగ్రెస్ కు మారి ఇంద్రమ్మను తొక్కుతూ 100 కోట్లకు అమ్ముడు పోయాడని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం ఐపోతుంటే గాడిద పళ్ళు తోమావని ఎద్దేవా చేశారు. తస్మా జాగ్రత్త కడియం శ్రీహరి ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. రైతు బంధు,రైతుభీమ, రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తూ నేరుగా రైతు ఖాతాల్లో డబ్బులు పడేవిధంగా చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నెం1 గా తీర్చి దిద్దిన మహానుభావుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. జనవరి నుంచి ఇచ్చే రైతు బంధు 17500 లు భేషరతుగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటి వరకు సన్న వడ్లకు బోనస్ ఇవ్వలేదని రైతు కోసం ఏమి చేయలేదని మండిపడ్డారు.రైతులకు పోరాటం చేసిన వారిని అక్రమ అరెస్టులు చేస్తూ వారిపై కేసులు పెట్టి నిరంకుశ పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి ఖబడ్దార్ అని కడియం శ్రీహరి ఒళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు.లేని పక్షంలో రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చివాత పెట్టడం ఖాయమన్నారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,కర్ర సోమిరెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కనకం స్వరూప గణేష్,మార్కెట్ మాజీ డైరెక్టర్ రాజన్ బాబు,జిల్లా నాయకులు ఆకుల కుమార్,గుర్రం శంకర్,మాతంగి దేవయ్య,చింత శ్రీనివాస్,గోవింద్ అశోక్ యూత్ నాయకులు మారపల్లి ప్రసాద్,గుండె మల్లేష్,ఆకారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సంచార చేపల అమ్మకం వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నర్సంపేట, జనవరి 7, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలో సంచార చేపల అమ్మకం వాహనాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పీ.ఎం. ఎం.ఎస్.వై) కింద మాదన్నపేట గ్రామానికి చెందిన ఎస్.హెచ్.జీ సభ్యురాలు దొంతరబోయిన స్వాతికి మంజూరు చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఈ వాహనాన్ని ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు.ఇందిరా మహిళా శక్తి పథకం కింద రూ.10 లక్షలతో సంచార చేపల అమ్మకం వాహనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో సభ్యురాలు వాటాధనం రూ.4 లక్షలు కాగా రూ.6 లక్షలు సబ్సిడీ మంజూరి చేసినట్లు తెలిపారు. సంచార చేపల అమ్మకం వ్యాపారం నిమిత్తం ఐదు రోజులపాటు హైదరాబాదులో శిక్షణ తీసుకున్నదన్నారు.ఈ వ్యాపారంలో మంచి రుచిగల కొత్త వంటకాలు తయారుచేసి వ్యాపారం చేసుకోవాలని సూచించారు. చేపల సరఫరా కోసం మత్స్యశాఖ అధికారుల సహకారం పొందాలని, చేపలు సరఫరా చేసే వారితో టైప్ చేసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాలలో అమ్మకాలు జరిపే విధంగా సంచార వాహనాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వ్యాపారంలో మహిళలు ఆర్థికంగా రాణించాలని మరికొందరికి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీ.ఆర్.డీ.ఏ- సెర్ప్ డీ.ఆర్.డీ.ఓ కౌసల్యా దేవి, జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ సత్య నాగమణి, డీ.ఆర్.ఓ విజయలక్ష్మి, ఏ.పీ.డీ రేణుకా దేవి, ఏ.పీ.ఎం మహేందర్, సీసీ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



## మారుమూల గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పడినప్పుడే

# అభివృద్ధి చెందినట్లు భావించాలి

**ఏజెన్సీ గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి అటవీ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించాలి**

**గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పడినప్పుడే ప్రజల ఇబ్బందులు తొలిగిపోతాయి**

**యాస్ప్రిషన్ జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

తాడ్వాయి జనవరి 07మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే పట్టణాలు అభివృద్ధి చెందడమే కాదని,గ్రామాలలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందిందని భావించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం జిల్లాలోని తాడ్వాయి మండలంలోని కొడిశాల నుండి పోచాపూర్(వి) వరకు 4 కోట్ల 10 లక్షల నిధులతో బిటి రోడ్డు, ఆర్అండ్బి రోడ్డు లింగాల నుండి బొల్లేపల్లి (వి) వరకు 4 కోట్ల 10 లక్షల నిధులతో బిటి రోడ్డు, ఆర్ అండ్ బి రోడ్ పోచాపూర్ నుండి బందాల వరకు 3 కోట్ల 80 లక్షల నిధులతో బిటి రోడ్డు,పోచాపూర్ లోని మిని గురుకులం లో 40 లక్షల నిధులతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం పనులకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ పిఒ చిత్రా మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ లతో కలిసి శంకుస్థాపనలు చేశారు.అనంతరం పోచపూర్ గ్రామంలో అధికారులతో కలసి నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి హాజరై గ్రామస్థులకు గ్రామములో కావాల్సిన సదుపాయాల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 13న మారుమూల గ్రామాల్లో పర్యటించిన సందర్భంలో ద్విచక్ర వాహనాలు సైతం వెళ్ళని పరిస్థితి ఉండడంతో ఎలాగైనా బీటీ రోడ్లు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో నేడు ఆయా గ్రామాల రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందని, రోడ్ల సౌకర్యం ఏర్పడినప్పుడే గిరిజనులకు సకాలంలో మెరుగైన వైద్యం అందడంతో పాటు అన్ని రకాల ఇబ్బందులు తొలిగిపోతాయని అన్నారు.భారీ వర్షాలు కురిసిన సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశంతో కంటైనర్ హాస్పిటల్, పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని వీటిని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాల్లోని మంత్రులు



ఆయా రాష్ట్రాల ఏజెన్సీ ప్రాంతాల్లో కంటైనర్ హాస్పిటల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.అనేక సంవత్సరాల క్రితం గుట్టలు కొండలపై గ్రామాలను ఏర్పాటు చేసుకున్న గిరిజనులకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అన్ని విధాలుగా కష్టాలకు గురయ్యారని, గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన బలరాం నాయక్ తాను కలిసి పసర-లింగాల, పసర- మేడారం గ్రామాల గల రోడ్డును విస్తృత పరచడం జరిగిందని వివరించారు. గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా తాను జిల్లా అధికారులను నిద్రపోనివ్వలేదని, శంకుస్థాపన చేసిన రోడ్డు నిర్మాణ పనులను రెండు మూడు నెలల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కేంద్ర అటవీ శాఖ అధికారులు అటవీ ప్రాంతాల్లోని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా సానుకూలంగా స్పందించాలని, అడవులను కాపాడుకుంటూనే రోడ్లను ఏర్పాటుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఐటీడీఏ ల బలోపేతానికి నిర్ణయం తీసుకున్నారని, దీనిలో భాగంగా ఐటీడీఏ ల పరిధిలోని గ్రామాలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని, గ్రామాలలో జరుగుతున్న పనులకు రాజకీయాలకు అధికంగా అన్ని పార్టీలు సహకరించాలని అన్నారు. రానున్న రోజులలో గ్రామాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు తో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన వారికి అందించడానికి కృషి చేస్తానని మంత్రి అన్నారు. ఏజెన్సీ గ్రామాలకు



రోడ్డు సౌకర్యాలు కల్పిస్తున్న సందర్భంలో అటవీ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించాలని,కేంద్ర ప్రభుత్వం గుర్తించిన యాస్ప్రిషన్ జిల్లాలో పలు సౌకర్యాలు కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని అన్నారు.అనంతరం పోచాపూర్ లోని మినీ గురుకులం లో విద్యార్థుల కోరిక మేరకు విద్యార్థుల తొ కలసి నృత్యం చేశారు. అక్కడ విద్యార్థుల కొరకు మధ్యాహ్నం భోజనం తయారు చేస్తుండగా వంట గదిని మంత్రి పరిశీలించి మెనూ ప్రకారం రుచి కరమైన భోజనం పిల్లలకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రమ్, పీఆర్ ఈ ఈ అజయ్ కుమార్,ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశం, డి పి ఓ దేవ్ రాజ్, ఆర్టీసీ డి ఎం జోస్న, తహసిల్దార్, ఎంపి డి ఓ, పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, మేడారం జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ లచ్చు పటేల్, మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ దొర,సంబంధిత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన సీపీ




గీసుగొండ సంగెం జనవరి 7మేజర్ న్యూస్ (సూర్య)మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అభినందించారు.మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సంగెం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ ఈశ్వర్ సహకారంతో సే నో టూ డ్రగ్స్ అనే నినాదం తో పనికి రాని కాగితాలతో రూపొందించిన ప్రచార సామాగ్రిని పోలీస్ కమిషనర్ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా చిన్నారులు చేసిన ప్రయత్నం అభినందనీయమని సీపీ అన్నారు. పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల తుది జాబితా విడుదల

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 07 మేజర్ న్యూస్: ఓటర్ల తుది జాబితా-2025 ను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో పోలింగ్ కేంద్రాల వారీగా వివరాలను సోమవారం వెల్లడించారు. నూతన జాబితా తయారీలో భాగంగా గత సంవత్సరం ఆగస్టు 20 నుండి అక్టోబరు 18వ తేది వరకు బీఎల్ఓ(బూత్ లెవల్ ఆఫీసర్) ఇంటింటి సర్వే నిర్వహించారు. మృతులు, వలస ఓటర్ల తొలగింపుతో పాటు, ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన యువతకు కొత్తగా ఓటుహక్కు కల్పించేందుకు ఫాం-6 దరఖాస్తులు స్వీకరించారు. రెండు నెలల పాటు కొనసాగిన సర్వేతో పాటు.. ఆన్ లైన్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ చేపట్టారు. ఆయా వివరాలతో గతేడాది అక్టోబరు 29న ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేశారు. దీనిపై వచ్చిన అభ్యంతరాలతో పాటు కొత్తగా మార్పులు, తొలగింపునకు వచ్చిన అర్జీలను విచారించి తుది జాబితా 6వ తేదీ సోమవారం ప్రచురించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.



## ఐనవోలు జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు

# సమన్వయంతో కృషి చేయండి



### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

హనుమకొండ , జనవరి 07, మేజర్ న్యూస్ సూర్య: ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఐనవోలు లోని శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జాతర నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య సేవలు అందించాలని, అంబులెన్స్లను అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేయాలన్నారు. రోడ్ల మరమ్మతు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతర పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అన్నారు. జాతర కు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే మహిళా భక్తులకు స్నానపు గదులు, టాయిలెట్స్ సరిపోను ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తగినన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. జాతర లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మినీ వెహికల్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఐనవోలు జాతర ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయాలన్నారు. వీఐపీ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. జాతర లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఆలయంలో శాశ్వత నిర్మాణాలకు నిధులు తీసుకువస్తానని, చారిత్రక ఆలయం కాబట్టి పురావస్తు అధికారులతో మాట్లాడి అభివృద్ధి కి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ కూడా ఏర్పాటైందన్నారు. మంత్రి సురేఖ తో వీడియో కాల్ ద్వారా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర అభివృద్ధికి రూ.10 కోట్లు కావాలని అన్నారు. జాతర అభివృద్ధి కి శాశ్వతంగా ఉండేలా స్నానపు గదులు, టాయిలెట్స్, తదితర పనులను చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత జాతర ను విజయవంతంగా నిర్వహించిన విధంగానే ఈ జాతరను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. పారిశుధ్య నిర్వహణ బాగుండాలని, తాగునీటి సరఫరా లో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసే దగ్గర నీడ ఉండే విధంగా షెడ్స్ సిద్ధం చేయాలన్నారు. జాతర లో ప్లాస్టిక్ నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా దుకాణదారులకు తెలియజేయాలనీ, ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను విక్రయించినట్లయితే జరిమానా విధించాలన్నారు. జాతర లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు, నిఘాను ఉంచాలన్నారు. వరంగల్ మేయర్ సుధారాణి మాట్లాడుతూ మేడారం తరువాత జరిగే పెద్ద జాతర ఐనవోలు మల్లికార్జున స్వామి జాతర అని, జాతర ను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఫాగింగ్ మిషన్ జాతర లో ఏర్పాటు చేస్తామన్నారు. చెత్త తరలింపునకు సంబంధించి డంపర్ బిన్లను అందుబాటులో ఉంచుతామన్నారు. కార్పొరేషన్ పరంగా అన్ని విధాలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి సారి జాతర ఏవిధంగానైతే విజయవంతంగా నిర్వహిస్తున్నారో ఈ జాతర ను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ, చెత్త తరలింపు లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఎక్కడ కూడా సమస్య లేకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున జాతర కు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని, పారిశుధ్య నిర్వహణ కు సిబ్బందిని కేటాయిస్తామని, చెత్త తరలింపు కోసం స్వచ్ఛ ఆటోలను సిద్ధంగా ఉంచుతామన్నారు. కుడా తరపున కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారు. రాష్ట్ర టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ జాతర కు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలన్నారు. మున్సిపల్ శాఖ అందిస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జాతరకు భక్తులు ఈసారి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. కుడా శాఖ ఆధ్వర్యంలో విద్యుత్తు లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ జాతరకు కావలసిన ఏర్పాట్లను కుడా ఆధ్వర్యంలో చేపడతామని, ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సమర్పించినట్లయితే వాటిని సమకూర్చుతామన్నారు. సమీక్షా సమావేశంలో పోలీసు, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, కుడా, సంక్షేమ, విద్యుత్తు, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల గురించి వివరించారు.జాతర కు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి,టెస్కాబ్ రాష్ట్ర ఛైర్మన్ రవీందర్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు ఆవిష్కరించారు. సమావేశంలో డీసీపీ రవీందర్, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ తిరుపతి, ఐనవోలు దేవస్థాన ఈవో నాగేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# అభివృద్ధికి అందరు సహకరించాలి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి, జనవరి 07, మేజర్ న్యూస్ సూర్య:అభివృద్ధికి అందరూ సహకరించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,మేయర్ గుండు సుధారాణి ,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి ,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే లు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు స్మార్ట్ సిటీ నిధుల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై చర్చించారు. భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశించారు. బండ్ ఆవరణలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటుచేసి మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నగరంలో పార్క్ లలో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను మరమత్తులు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు.బాలసముద్రం, పోతన నగర్ లలో ఉన్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డంపింగ్ యార్డులను వెంటనే పూర్తి చేయాలని, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని సదరు కాంట్రాక్టర్ తీసుకున్న పనులను అన్నింటిని సమవుజ్జీగా ప్రారంభించాలని నిర్ణయించారు.మాస్టర్ ప్లాన్ అనుగుణంగా నగరంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా విస్తరణ పనులను చేపట్టాలని అధికారులకు ప్రత్యేక అధికారాలు జారీ.హనుమకొండ బస్టాండ్ జంక్షన్ నుంచి కాంగ్రెస్ భవన్ వరకు ఎడమ వైపు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెడల్పు చేస్తే రోడ్డు పై ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందని,ప్రధాన రహదారుల్లో ఉన్న భవనాలకు వెనక్కి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.షాపింగ్ కాంప్లెక్స్ లలో గ్రౌండ్ ఫ్లోర్ లో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకునేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. పోతన నగర్ రోడ్డు వైన్డింగ్, భద్రకాళి అమ్మవారి పార్కింగ్,పెద్దమ్మగడ్డ చివర రోడ్డు విస్తరణ పరిశీలించాలని,బాధితులు ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో ఇంకా ఏమైనా ఖబ్జాలు ఉంటే అధికారులు వెంటనే దృష్టికి తీసుకుని రావాలని ఎమ్మెల్యే ఆదేశించారు.అసంపూర్తిగా ఉన్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని,రోడ్డుపై ఉన్న వారిని లోపలికి తీసుకోవాలని



సూచించారు. మహిళలకు చేయూత ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేకంగ అమలు చేస్తున్న పథకం ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ లను నగరంలో మరిన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో, ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో,రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.పశ్చిమ నియోజకవర్గ పరిధిలో స్వచ్ఛ ఆటోలు 142 ఉన్నాయి.నిరంతరం డ్రైనేజీ వ్యవస్థ,చెత్త సేకరణ పనులను ఎప్పటికప్పుడు చేయాలని అధికారులకు కోరారు. నగరంలో ప్రధానంగా ఉన్న పార్క్ ల అభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని వెల్లడించారు.కాజీపేట నుంచి సోముడి మార్గంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు జరిగాయి. మంత్రి గారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని,లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ,అర్ధవంతంగా నిర్మాణం లో ఉన్న గృహాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని,ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు అందించనున్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలన్నారు.నియోజకర్గ పరిధిలోని మరిన్ని కీలక అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆర్డీవో రాథోడ్ రమేష్,మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,ట్రాఫిక్ ఏసీపీ ,భాను కిరణ్,కుడా ఈ ఈ భీం రావు,ఇరిగేషన్ ఈఈ సీతారాం నాయక్,ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హౌసింగ్ నోడల్ అధికారి రాజేందర్, తహసీల్దార్లు భావ్ సింగ్,శ్రీపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి,టౌన్ ప్లానింగ్,స్మార్ట్ సిటీ,విద్యుత్తు శాఖ,గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జనవరి 07, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో పలు సమస్యలపై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా వాణికి జిల్లా ప్రజలు వివిధ సమస్యలపై దరఖాస్తులు కలెక్టరకు స్వయంగా అర్జీ పెట్టుకోగా వాటిని స్వీకరించి పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో 88 దరఖాస్తులు రాగా జడ్పీ సీఈవో కి 26, రెవెన్యూ శాఖకు 18 దరఖాస్తులు వచ్చాయని మిగతావి వివిధ శాఖలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు .కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

గణపురం జనవరి 07 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రంలోని బాలికల వసతి గృహంలో పనిచేస్తున్న దొడ్డిపాటి లావణ్య చంద్రశేఖర్, దంపతుల కుమారుడు హర్షవర్ధన్ జన్మదినాన్ని పురస్కరించుకొని దాన బస్తాలను అందజేశారు. ఈ సంద ర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దానా బస్తాలను అందజేసిన దొడ్డిపాటి లావణ్య చంద్రశేఖర్, దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## పద్మశాలి క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, జనవరి 07,మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాటారం మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గాదె రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అడ్డగట్ల శ్రీధర్, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు పులి అశోక్, మీడియా విభాగం రాష్ట్ర నాయకులు సామల శ్రీనివాస్ , యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖ్యాతం అనిల్ కుమార్ , కాటారం మండల అధ్యక్షులు దోమల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండలంలో కమ్మిన పొగ మంచు, వాహనదారుల ఇబ్బందులు



వెంకటాపురంనూగూరు జనవరి 7 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మంగళవారం తెల్లవారు జామున మంచు కమ్ముకుంది. దట్టంగా మంచు కురుస్తుండటంతో ప్రధాన రోడ్లపై వచ్చే వాహనాలు కూడా కనబడని పరిస్థితి ఏర్పడింది. దీంతో వాహనదారులు లైట్లు వేసుకొని వెళ్లాల్సి వస్తోంది. చలి తీవ్రత సైతం పెరగడంతో మండలవాసులు ఇళ్ళ నుంచి బయటికి వెళ్లాలంటే జంకుతున్నారు. మంచు కురుస్తుండటంతో మండలం పూర్తిగా జమ్ము కాశ్మీరు తలపిస్తుందని స్థానికులు చెబుతున్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 07, మేజర్ న్యూస్ సూర్య: ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాల యంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్ లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్





దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్ ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి, ఆ ఫైల్ లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదే విధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, తహసీల్దార్ లు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర,బాలికల వసతి గృహాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

### వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి
### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

స్టేషన్ ఘనపూర్, జనవరి7,మేజర్ న్యూస్(సూర్య):వసతి గృహాలను పరిశు భ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్సి బాలికల,బాలుర వసతి గృహాల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ మంగళవారం పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలమరమ్మత్తులు వేగవంతం చేయాలన్నారు.వసతి గృహాల ఆవరణ ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం భోజన శాలను సందర్శించారు. మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదనంతరం సముద్రాల గ్రామంలో పర్యటించి గ్రామపంచాయతీ కార్యాల యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్ధుల నిర్వహణ విధానాన్ని పరిశీలించి సక్రమంగా నిర్వహించాలన్నారు.నర్సరీని సందర్శించి మొక్కలకు సంబందించిన బ్యాగ్ లను పరిశీలించి ఫిల్లింగ్ సరిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయశ్రీ, పంచాయతీ రాజ్ డిఈఈ రాజగోపాల్ రావు,ఏపీఓ ప్రేమయ్య,పంచాయతి కార్యదర్శి చుక్క లింగయ్య,హెచ్ డబ్ల్యు వో



మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి చెరువును నింపుతాం

తరిగొప్పుల డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని ప్రతి చెరువును నింపి రైతులకు రెండు దఫాలుగా సాగునీరు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు మంగళవారం రోజున తరిగొప్పుల మండల కేంద్రంలో దేవాదుల ఎత్తిపోతల పథకంలో పేజ్ 4 లిఫ్టుపనులను ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ హయంలోనే ఈ ప్రాజెక్టుకు నిధులను మంజూరు చేసామని కానీ కాంగ్రెస్ అలసత్వం వల్ల పనులు ముందుకు సాగడం లేదని తెలిపారు కొందరు కాంగ్రెస్ నేతల మాటలు వింటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటాయని పైపులైను ద్వారా మండలంలోని చెరువులన్నింటినీ నింపి రెండు పంటలకు సాగునీరు అందిస్తామని తరిగొప్పుల మండలం ఎత్తైన మండలం కావడంతో ఎన్నో ఏళ్ల రైతుల కళ సహకారమవుతుందని చెరువులలో నీరు నింపడం వల్ల బోరు బావులలో భూగర్భ జలాలు పెరుగుతాయి అన్నారు రైతుల శ్రేయస్సుకోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని రైతును రాజు చేయడమే టిఆర్ఎస్ ప్రభుత్వం ఎజెండా అని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వమని వారు తెలిపారు టిఆర్ఎస్ హాయంలో రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈ ప్రభుత్వ హాయంలో ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలే గ్రహిస్తున్నారని అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ అహర్నిశములు కృషి చేస్తానని నియోజకవర్గంలో ప్రజల కాళ్ళు కడిగి నెత్తిన పోసుకున్న తప్పేలేదని ప్రజల ఆశీర్వాదం ఎల్లవేళలా నాపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి నాయకులు సుదర్శన్ లింగం యాదగిరి వెంకటరెడ్డి రామరాజు, జూమ్లాల్ రాజారాం రాజు ప్రభుదాస్ మహిపాల్ జైపాల్ సతీష్ టోనీ జంపులు మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ యాదవ్ కొమురయ్య కనకయ్య కనకరాజు రవి రాజు తరిగొప్పుల మండలాల టిఆర్ఎస్ నాయకులు



మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, జనవరి 07, మేజర్ సూర్య న్యూస్: కాటారు మండల కేంద్రంలోని హలో అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. మండల కేంద్రంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మోడల్ కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు, శ్రీపాద కాలనీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, శ్రీ హర్షిత డిగ్రీ కళాశాల నుండి సినిమా హాలు వరకు రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు, వివేకానంద పాఠశాల నుండి అయ్యప్ప గుడి వరకు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు అధికారులు పాల్గొనగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడంలో తమ ప్రభుత్వం ముందుంటుందని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సమ్మయ్య, మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, మాజీ సర్పంచులు నవీన్ రావు, తెప్పెల దేవేందర్ రెడ్డి, అశోక్ కుమార్, అజ్మీర రఘురాం నాయక్, మాజీ ఎంపిటిసిలు మహేష్ రవీందర్రావు, జాడి మహేశ్వరి, ఓం సింగ్, మాజీ జెడ్పిటిసిలు ఆంగోత్ సుగుణ, లింగమల శారద, కొండ రాజమ్మ, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అంతా విజ్ఞానంపైనే ఆధారం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 07, మేజర్ న్యూస్ సూర్య: భవిష్యత్తు అంతా విజ్ఞానం పైనే ఆధారమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ట్రమ్ల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షెల్ కంపెనీ సౌజన్యంతో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ₹జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, విజ్ఞాన ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తు మొత్తం విజ్ఞానం మీదే ఆధారపడి ఉందని, అందుకోసం ఈ ప్రయోగశాల విద్యార్థినీవిద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో అనేక అంశాలపై ప్రశ్నలు వేస్తూ వారి తెలివి తేటలను పరిశీలించి విద్యార్థులు, పాఠశాల సిబ్బందిని అభినందించారు.అంతకు ముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రమేష్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. సునంద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. కృష్ణమూర్తి, ఏఎంఓ శ్రీనివాస్, సిఎంఓ బి. నరసింహారావు, జిసిడిఓ గౌసియా బేగం, సైన్స్ ఆఫీసర్ సిహెచ్. ఉపేందర్, మండల



విద్యాశాఖ అధికారి వి. రాజేందర్, జెడ్పిఎస్ఎస్ తొర్రూర్ ప్రధానోపాధ్యాయులు రమేష్, స్ట్రమ్ల్ ఫౌండేషన్ సిబ్బంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రైవేట్ జాబ్ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలి

## మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి, జనవరి 7 ( మేజర్ న్యూస్ సూర్య) : జిల్లాలోని నిరుద్యోగ యువత ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన కొనసాగిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, అనేక కష్టాలు పడుతూనే పైకి ఎదగాలని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయిలో గల



పీఎస్ఆర్ గార్డెన్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈజీ ఎంఎం సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సీజీఎం స్పెషల్ కమిషనర్ సీఈవో బి.షఫీ ఉల్లా, కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పలు కంపెనీల సహకారంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. ఇదే తరహాలో గత సంవత్సరం జూలైలో జాబ్ మేళా నిర్వహించామని, జీవనోపాధి కోసం ప్రైవేటు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నిరుద్యోగులు కష్టపడాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే జిల్లా నుంచి 250మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారన్నారు. కొంతమంది నిరుద్యోగులు ఉద్యోగ వేటలో ఉంటూ వ్యవసాయం, వ్యాపార రంగాలపై దృష్టి సారిస్తున్నారని,





మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల రుణాలను మంజూరు చేస్తోందన్నారు. ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన వారు నేడు అదే కంపెనీలకు సీఈఓగా కొనసాగుతున్నారని, వేతనాలు తక్కువ ఇస్తున్నారని నిరాశ చెందకుండా ముందుకు సాగాలన్నారు. తాను చిన్నతనం నుండే అనేక కష్టాలు ఇబ్బందులు పడి ఈ స్థాయికి ఎదిగానన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 800మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా మంగళవారం12,200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అవకాశాలు రాని వారు నిరాశ చెందకుండా పుస్తక పఠనం చేస్తూ వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. రానున్న రోజులలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వివిధ కంపెనీలలో సెలెక్ట్ అయిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ పత్రాలను మంత్రి అందచేశారు. కాగా, మెగా జాబ్ మేళాలో 48 కంపెనీలకు గాను 12,220 ఖాళీలు ఉండగా 11 కంపెనీలు మేళాలో పాల్గొన్నాయి. 1245మంది యువత ఉద్యోగాల కోసం తమ పేర్లు నమోదు చేసుకోగా 101మంది ఆఫర్ లెటర్ అందుకున్నట్లు అదికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీలకు చెందిన సీఈఓలు, అదనపు కలెక్టర్ ఇంచార్జీ సంపత్ రావు, ఎల్ డీఎం జయప్రకాష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## ఓసి త్రీ లో భూ నిర్వాసిత రైతుల ఆందోళన

### పరిహారం ఇవ్వలేదని నిరసన

### రెండు గంటలపాటు నిలిచిపోయిన బ్లాస్టింగ్

### తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

గణపురం జనవరి 07 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పరశురాం పల్లి సమీపంలోని ఓసి త్రీ ముందు భూనిర్వాసిత రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. సుమారు 450 ఎకరాలకు సంబంధించిన పరిహారం అందలేదని రైతులు నిరసన వ్యక్తం చేస్తూ లారీలను అడ్డుకున్నారు. అదేవిధంగా పరిసర గ్రామాల ప్రజలు బ్లాస్టింగ్ శబ్దంతో పాటు దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు లారీలను అడ్డుకోవడంతో బ్లాస్టింగ్ ఆలస్యంగా సాయంత్రం 6 గంటలకు చేపట్టారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రతిరోజు తాము ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని బాధిత రైతులు సింగరేణి అధికారులను హెచ్చరించారు.

## మంథనిని నియోజకవర్గాన్ని సరస్వతి నిలయంగా

# మార్చడమే నా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

విద్యను అందుబాటులోకి తీసుకొచ్చి వారి జీవితాలను మార్చేవిధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే తల్లితండ్రులు కూడా వారికి ప్రోత్సాహం అందించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , ట్రస్మ ఏరియా కమిటీ అధ్యక్షుడు కొట్టే శ్రీశైలంలతో కలిసి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్ ల సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకు ట్రస్మ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం ఏరియా కమిటీ అధ్యక్షుడు కొట్టే శ్రీశైలం, ట్రస్మా జిల్లా జనరల్ సెక్రటరీ సంపత్ రావు, ఉపాధ్యక్షుడు కార్తీక్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఏరియా కమిటీ కోశాధికారి వెంకటేష్ గౌడ్, టస్మా జిల్లా కార్యవర్గ సభ్యులు మంజుల, ఆదర్శ హై స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు వెంకటేశ్వర్లు, సూర్య జిత్, రాజు, సుదర్శన్, రామ్ చందర్ రెడ్డి, సాయి వాణి, నవీన్ , రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తాం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 07 మేజర్ న్యూస్: తెలంగాణ పోరాట యోధులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషిచేసిన మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా అధ్యక్షులు ఎలగొండ

## భూపాలపల్లి ఎం.ఎల్.ఎ గండ్ర సత్యనారాయణ రావు పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆవిష్కరించారు . కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు పూల బోకే అందజేసి శాలువా తో సన్మానం చేశారు. అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని సైతం వదులుకున్న గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారుఇప్పటికే ప్రభుత్వం ఆయన జయంతి ,వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్ ,రాష్ట్ర రాజకీయ విభాగం నాయకులు గూట్ల తిరుపతి , ఇప్పకాయల నరసయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలిపాక ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు బొద్దుల శంకర్, విక్రమ్ సేన, రాష్ట్ర రైతు విభాగం నాయకులు తుమ్మ రమేష్, రాష్ట్ర మీడియా సెల్ విభాగం నాయకులు సామల శ్రీనివాస్ ,శేఖర్ నాని, సుభాస్ కాలనీ ఆదర్శ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ శీను కార్యదర్శి దుబాసి రాజం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి క్యాతం అనిల్ కుమార్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి వంగ కుమారస్వామి, నాయకులు క్యాతం మహేందర్, దుబాసి సమ్మయ్య ,రాచర్ల శ్రవణ్, తాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను విమర్శించే అర్హత బీఆర్ఎస్ కు లేదు

**రైతన్నకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది**

**కాంగ్రెస్ పార్టీ ఏం చెబుతుందో అదే చేస్తుంది**

**కిసాన్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్**

ములుగు ప్రతినిధి, జనవరి 7(మేజర్ న్యూస్ సూర్య) : కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి, అర్హత బీఆర్ఎస్ పార్టీకి, నాయకులకు లేదని ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను ఖచ్చితంగా నెరవేరుస్తుందని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు 10 లక్షల వరకు ఉచిత వైద్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తుందన్నారు. రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ, సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్, జనవరి 26 నుండి రైతులకు రైతు భరోసా సంవత్సరానికి 12000 రూపాయలు, ఒక్క ఎకరం భూమి లేని రైతు కూలీలకు కూడా 12000 రూపాయలు అందించాలని నిర్ణయం తీసుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. బీసీ కుల గణన, నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం మెగా డిఎస్సీ, గ్రూప్స్, గ్రేడ్ - 2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తూ యువత భవిష్యత్ నిర్మించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఏడాదిలోపే ఎన్నో పథకాలు అమలు చేసి తెలంగాణ ప్రజల కలలను నెరవేర్చే దిశగా ప్రయాణం సాగిస్తున్నదని అన్నారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు పంట



రుణమాఫీ లేదు, లక్ష రూపాయల పంట రుణాన్ని మాఫీ చేయలేక నాలుగు విడతలుగా చేస్తానని, రుణాల వడ్డీని కూడా మాఫీ చేయలని ఎద్దేవ చేశారు. ధరణి పేరుతో రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుని, కాస్తులో ఉన్నవారికి హక్కులు లేకుండా చేసి, పహాని వ్యవస్థను నిర్వీర్యం చేసి రైతులను మోసం చేశారన్నారు. పోడు భూముల రైతులపై అటవీ అధికారులతో అక్రమ కేసులు పెట్టించిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదన్నారు. అటవీ అధికారులు పోడు భూముల రైతులపై అక్రమ కేసులు బనాయిస్తుంటే రైతుల పక్షాన పోరాటం చేసిన ఏకైక వ్యక్తి , అక్రమ కేసులు ఎత్తివేయాలని ధర్నాలు చేసిన వ్యక్తి, అసెంబ్లీలో పోడు భూముల రైతులకు పట్టాలు అందించాలని కోరిన వ్యక్తి సీతక్క అన్నారు. కావాలని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారని రాజేందర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తన్నదని, బీఆర్ఎస్ నాయకులు చెప్పే మాటలను ప్రజలు కూడా నమ్మే పరిస్థితిలో లేరని రాజేందర్ గౌడ్ అన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి హేయనీయం

## బిజెపి గోవిందరావుపేట మండల కన్వీనర్ మార్క సతీష్

గోవిందరావుపేట, జనవరి 7( మేజర్ న్యూస్ సూర్య ): హైదరాబాదు నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై మంగళవారం కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడి హేయమైన చర్య అని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బీజేపి గోవిందరావుపేట మండల కన్వినర్ మార్క సతీష్ అన్నారు. గోవిందరావుపేటలో జరిగిన పార్టీ నాయకుల సమావేశానికి సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వాపు ను చూసి బలుపు అనుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే కాంగ్రెస్ ముఖ్త్ భారత్ కాస్తా కాంగ్రెస్ నాయకుల ముఖ్త్ భారత్ కాబోతుందేమో చూసుకోవాలి అని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కాస్త ప్రజా రోదనగా మారిందని, ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకో కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కదా అని కాంగ్రెస్ కార్యకర్తలు వీధి రౌడీల్లాగా రెచ్చిపోతున్నారని, వారు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీని పాతాళంలోకి పాతేస్తారని సతీష్ హెచ్చరించారు. రేవంత్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం చెందిందని, దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీకి బీజేపీ తరుపున తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తక్కళ్ళపళ్ళి దేవేందర్ రావు , జాడి వెంకట్, ఏనుగు రవిందర్ రెడ్డి, కర్ర సాంబశివ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, చందా జ్యోతి, నామవరపు విజయలక్ష్మి, రుద్రారపు సురేష్, పసుల బాబురావు, సాంసోత్ రాజన్న నాయక్ , దుగ్గినేని భాను తది తరులు పాల్గొన్నారు.



## ఎస్.టి.యు క్యాలండర్ ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖాధికారి



ములుగు ప్రతినిధి, జనవరి7 (మేజర్ న్యూస్ సూర్య): స్టేట్ టీచర్స్ యూనియన్ ( ఎస్.టి.యు) 2025 జిల్లా క్యాలెండర్ ను ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని, విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంచాలని, పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు ములుగు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం క్రిష్ణయ్య, ఎసిజీఈ అప్పని జయదేవ్, సెక్టోరియల్ అధికారులు గుల్లపెల్లి సాంబయ్య, అర్షం రాజు, జి.రమాదేవి, సైకం శ్రీనివాస్ రెడ్డి, డీసీఈబి సహాయ కార్యదర్శి యాసం విక్రమ్, ఆడిటర్ మనోహర్ రావు, డీఈఓ కార్యాలయం సిబ్బంది దిలీప్, శివ, మల్లికార్జున్ ములుగు మండల అధ్యక్షులు మహ్మద్ హమీద్, ప్రధాన కార్యదర్శి డేగల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర దశరథ్, మూడ్ కసన్ సింగ్, వంక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ గ్రామ శాఖ నూతన కమిటీ అధ్యక్షుడు గా నిమ్మల స్వామి



టేకుమట్ల జనవరి 07 మేజర్ న్యూస్ సూర్య : బిఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాలకు మేరకు టేకుమట్ల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల నూతన బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా నిమ్మల స్వామి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి తెలిపారు. టేకుమట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల స్వామి ఉపాధ్యక్షులు గా తుమ్మల నాగరాజు, మేకల మొగిలి, ప్రధాన కార్యదర్శి మాదారపు ప్రబాకర్, సహాయ కార్యదర్శి సరికోమ్ముల ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి బూస శ్రీను, కోశాధికారి మాట్ల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు:తూర్పాటి రాములు ,తిప్పన వేని రాజయ్య,శెట్టి మొగలి, హేమ వీరయ్య, రాం కుమారస్వామి, మచ్చ పోషలు,ముఖ్య సలహాదారు ఆకోజు వర్దచారి, మామిడ్ల ఎల్లస్వామి, బందెల శ్రీనివాస్,మారపెల్లి రాయకొముర, అభి రాజు, ఈ సందర్భంలో టేకుమట్ల గ్రామ శాఖ నూతన అధ్యక్షుడు నిమ్మల స్వామి మాట్లాడుతూ తన ఎన్నిక కు సహకరించిన మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, టేకుమట్ల మాజీఎంపిటిసి అది సునీత రఘు, మండల ఉపాధ్యక్షులు బోడ్డు సదానందం, లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం తెలిపారు. తన మీద నమ్మకంతో నా ఎన్నికను ఎకగ్రీవం చేసిన గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు అని నిమ్మల స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు పింగిలి వెంకటేశ్వర్ల రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోతన వేన ఐలయ్య, రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్, రెడ్డి రాజుల రాజు, టేకుమట్ల గ్రామ బీ అర్ ఎస్ పార్టి ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పలమ్మ మృతికి సంతాపం తెలిపిన పోగుల సారంగ పాణి

స్టేషన్ ఘనపూర్, జనవరి7,మేజర్ న్యూస్(సూర్య):జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలోని అక్కనపెల్లి ఉప్పలమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, స్టేషన్ ఘనపూర్ మండలసర్పం చులఫోరమ్ మాజీ అధ్యక్షుడు,జనగాం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పోగుల సారంగపాణి మంగళవారం ఉప్పలమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొన్న రాజేష్,బీఆర్ ఎస్ పార్టీ నాయకుడు అన్నెపు ఐలయ్య,గ్రామస్తులు సిరికొండ రమణాచారి, మారేడుపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యువజన ఉత్సవాల్లో పాల్గొన్న జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్




వర్ధన్నపేట జనవరి07(మేజర్ న్యూస్ సూర్య): హైద రాబాదు లో యువజన సర్వీసుల శాఖ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యువజన సర్వీసులు మరియు పర్యాటకం సంస్కృతిక శాఖ ప్రధాన కార్యదర్శి స్మిత సబర్వాల్ (ఐఏఎస్) మరియు వాసం వెంకటేశ్వర్లు (ఐఏఎస్) డైరెక్టర్ యువజన సర్వీసుల శాఖ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో మరియు విద్యా రాజకీయ రంగంలో అంబేద్కర్ భావజాలాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ను స్మిత సబర్వాల్ సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

# విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు అధిరోహించచ్చు ఎమ్మెల్యే జిఎస్ఆర్




### మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ గైడ్ల పంపిణీ

టేకుమట్ల జనవరి 07 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లాటేకుమట్ల మండలంలోని గర్మిల్లపల్లి హైస్కూల్లో మాతృ శ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై పదవ తరగతి చదువుతున్న పదిహేడు మంది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ చేశారు.

ఈ ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థుల శ్రద్ధతో చదివి ప్రయోజకులు కావాలని. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూళ్లకు సౌకర్యాలు కల్పించడంలో చిత్తశుద్ధితో మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, శ్రద్ధతోని చదివి ప్రయోజకులై మన గ్రామానికి. మండలానికి.మన ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలని ఆయన అన్నారు . అనంతరం మాతృ శ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్ తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం. మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం , ఉపాధ్యక్షులు మాధం కొమురయ్య,చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ ,జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్. ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సంగి రవి, గర్మిళ్లపల్లి మాజీ ఎంపీటీసీ ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొయ్యాల చిరంజీవి, వంగ నరేష్, కోరే చందు, దుబ్యాల మాజీ ఎంపీటీసీ పోలు దాసరి రాజేశం, వెంకన్న . కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి గౌడ్ సొరుపాక సదానందం, రమేష్,మద్దెల కుమార్ , దిలీప్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలుగూరి అనిల్, నరేందర్,యాల నరేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య లక్ష్యాలను వందశాతం సాధించాలి

### డీఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు

ములుగు రూరల్, జనవరి 7 ( మేజర్ న్యూస్ సూర్య) : జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి వందశాతం ఆరోగ్య లక్ష్యాలను పూర్తి చేయాలని డీఎంహెచ్వో డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. మంగళవారం ములుగు మండలం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు ఆశా డే సందర్భంగా ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ.. తల్లి ఆరోగ్యం, పోషకాహారం, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, శిశు ఆరోగ్యము, వ్యాధి నిరోధక టీకాలు, టీబి నియంత్రణ మొదలగు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై, క్షేత్రస్థాయిలో విస్తృతంగా






అవగాహన కార్యక్రమాలు చేపట్టి వందశాతం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ దావాఖానాలో ప్రసూతి జరిగేటట్లు ఆశా కార్యకర్తలు పనిచేయాలని తెలిపారు. అసంక్రమిక వ్యాధులు హైపర్ టెన్షన్, షుగర్ స్క్రీనింగ్ టెస్టులను పూర్తి చేయాలని, అదేవిధంగా టీబి నియంత్రణలో ఆశా కార్యకర్తలు ప్రతీనెల 10 తెమడ పరీక్షలు చేయించి గుర్తించబడిన టీబి వ్యక్తులకు టీబీ మందులను అందించి, టీబీ వ్యాప్తిని అరికట్టాలని సూచించారు.ఈ సదర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రణధీర్ పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్ కుమార్, రాయినిగూడెం పీహెచ్‌సీ వైద్యులు ప్రసాద్, నాగ అనిష్, ఇన్చార్జి డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపద రావు, ఎంహెచ్ ఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేష్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ అరుణ కుమారి, సూపర్వైజర్స్ దేవేందర్, నిర్మల, దేవమ్మ, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలలో సృజనాత్మకతను వెలికితీయడమే

# ముగ్గుల పోటీ లక్ష్యం



పర్వతగిరి (జనవరి 7 )సూర్యా న్యూస్: మంగళవారం ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా సమక్షంలో ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం మరియు యువజన సంఘం ఆధ్వర్యంలో మహేశ్వరి గార్డెన్ లో సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమానికి మహాసభ జిల్లా అధ్యక్షుడుగా దుబ్బ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత నాలుగు సంవత్సరాల నుండి ముగ్గుల పోటీలు వనభోజన కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు బట్టల పంపిణీ దుప్పట్లో పంపిణీ కార్యక్రమాలు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల మహిళల్లో ఉండబడే సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ముగ్గుల పోటీలు ఉపయోగపడతాయని అని అన్నారు.మన సంస్కృతి కాపాడుకునేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ. ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోసుమారు 400 మంది ఆర్యవైశ్య సోదరీమణులు





మరియు అన్ని విభాగాల నాయకులు మరియు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో. మొదటి బహుమతి తేజ ద్వితీయ బహుమతి వి లావణ్య తృతీయ బహుమతి తాటిపల్లి ప్రసన్న గార్లు గెలుపొందడం జరిగింది. మరియు10 కన్సోలేషన్ ప్రైజులు మరియు పార్టిసిపేట్ అయినా ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ గారు కోశాధికారి గందె. శ్రీనివాస్ గుప్తా మహిళ సంఘ అధ్యక్షులు చోల్లేటి కళావతి గారు.గారు కోశాధికారి తాటి పెల్లి రాజమణి గారు అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ సుప్రియ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సంపూర్ణ ధనలక్ష్మి యూత్ విభాగం అధ్యక్షులు యాద గణేష్ గారు సెక్రెటరీ రేపల హరి ఉపాధ్యక్షులు దాచేపల్లి సీతారాం గారు శ్రీరామ్ శ్రీనివాస్ గారు సోమ అశోక్ గారు అల్లాడి బద్రి గారు బొజ్జ వెంకటేశ్వర్లు పుల్లూరు రవి గారు పాల మురళి గారు చోలేటి కిషన్ పరమేశ్వర్ మిత్తింటి సురేందర్ గారు.

# గోపాలపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఎన్నిక



చిట్యాల జనవరి 7 మేజర్ న్యూస్: మండలంలోని గోపాల్ పూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ తెలిపారు. మంగళవారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తల అభిప్రాయం మేరకు కమిటీ అధ్యక్షులుగా కొండా కృష్ణ, ఉపాధ్యక్షులుగా మాట్ల భద్రయ్య, ప్రధాన కార్యదర్శి గా గోవింద్ నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీరాం సదయ్య ను ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షులుగా అంబా ల రాజు, ప్రధాన కార్యదర్శిగా కోరుకొప్పుల ప్రసన్న కుమార్, సోషల్ మీడియా ఇంచార్జిలు గా ఏరుకొండ రఘు, పైడిపాల సురేష్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులుగా తౌటు సంజీవ్, బీసీ సెల్ అధ్యక్షులుగా మామిడి శెట్టిరాజు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు పిట్ట సురేష్, ఏరుకొండ రాజేందర్ గౌడ్, మడికొండ రవీందర్ రావు, కాట్రేవుల కుమార్, దామెర రాజు, గొల్లపల్లి రాజు, అచ్చే భాస్కర్, చిలకల రమేష్, ఏకు వెంకటేష్, ఆడప పవన్, పోతుల సృజన్, అజ్మీర ప్రవీణ్, అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య పిరికిపంద చర్య

### దోషులను కఠినంగా శిక్షించాలి

### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ డిమాండ్

భూపాలపల్లి టౌన్ జనవరి 07 మేజర్ న్యూస్ సూర్య: చత్తీస్గఢ్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య చేయడం పిరికి పందల చర్య అని,దోషులను కఠినంగా శిక్షించాలి అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఎన్.యు.జె (ఐ) స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది రమేష్ లు యూనియన్ తరుపున డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.వాస్తవాలను వెలికి తీసే జర్నలిస్టులను హత్యలతో,భౌతిక దాడులతో భయభ్రాంతులకు గురి చేయాలను కోవడం అవినీతిపరుల అవివేకమే అవుతుంది తప్ప,హత్యలు,భౌతిక దాడులకు జర్నలిస్టులు భయపడరనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తుతెరగాలని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన అవినీతి కాంట్రాక్టర్లు తీరును,వారికి కాపలా కాస్తున్న ప్రభుత్వ యంత్రాంగం తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ దోషులకు కఠినంగా శిక్షించాల్సిందిగా యూనియన్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ దారుణ హత్య వ్యవహారంలో విచారణను వేగవంతం చేసేందుకు కాలపరిమితి విధించాలని,హంతకులను చట్ట ప్రకారం శిక్షించాలని టీ.ఎస్.జే యూ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ సందర్భంగా ముకేశ్ చంద్రకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## బస్సు షెల్టర్ కు అడ్డంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ల తొలగింపు



గణపురం రూరల్, జనవరి 07 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గాంధీ నగర్ జంక్షన్ వద్ద బస్సు షెల్టర్ కు అడ్డంగా వివిధ పార్టీల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులకు నిలబడేందుకు కూడా చోటు లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో మంగళవారం స్థానిక పంచాయతీ సిబ్బంది బస్సు షెల్టర్ కు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించి ప్రయాణికులు కూర్చునే అవకాశం కల్పించారు. రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు పోటాపోటీగా ప్రభుత్వ నిర్మాణాల వద్ద ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది ఫ్లెక్సీలను తొలగించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## రమేష్ బిధూరిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి డిమాండ్



రేగొండ,జనవరి 07,మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ పై బీజేపీ నేత రమేష్ బిధూరి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి తీవ్రంగా ఖండించారు. ఇటువంటి మహిళా వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన రమేష్పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటువంటి ప్రకటనలు చేస్తున్నందుకు బీజేపీ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని అన్నారు. రమేష్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే మహిళల పట్ల బీజేపీ సంకుచిత మనస్తత్వ ధోరణి బయటపడుతోందని విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల సమయంలో వాస్తవ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకే బీజేపీ ఉద్దేశపూర్వకంగా ఇలాంటి వ్యూహాన్ని అనుసరిస్తున్నట్టు కనిపిస్తోందని విమర్శించారు. బీజేపీ నిజమైన స్వభావం, వ్యవహార శైలి, ఎజెండా వంటి విషయాలను ఈ సంఘటన చాలా స్పష్టంగా వెల్లడించిందని క్రాంతి పేర్కొన్నారు. రమేష్ చేసిన వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతను సన్మానించిన జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్



పర్వతగిరి (జనవరి 7 )సూర్యా న్యూస్ : రాష్ట్ర పద్మశ్రీ అవార్డు గ్రహీతను సన్మాణించడం నా అదృష్టంగా భావిస్తున్నానని జిల్లా పరిషత్ మాజీ కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్ అన్నారు. ప్రభుత్వం కళాకారులను ఇంతగొప్పగా అవ్వార్డు ఇవ్వడం గర్వాంగా భావించాలని ఆయనన్నారు. మంగళవారం నాడు ఒక ప్రయివేట్ కార్యక్రమం లో దౌలత్ నగర్ కు వచ్చిన రాష్ట్ర పద్మశ్రీ అవార్డు గ్రహీత, బాల్యమిత్రుడు గడ్డం సమ్మయ్య ను పూర్వ ప్రాధమిక పాఠశాల లో ఘనంగా కోఆప్టెడ్ సభ్యులు గ్రామస్తుల సమక్షం లో షాలువాతో సన్మానించారు. ఇటీవలే సమ్మయ్య ను నూతన ప్రభుత్వం 25 లక్షలు, 600గజాల ఇంటి స్థలం, నెలకు 25000 వేతనం ఉత్తర్వులు ఇచ్చి సన్మానించింది. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ అవార్డు గ్రహీత జంగిలి బాబు, నాయకులు దొనికి కొమురయ్య, అబ్రపూరివెంకటేశ్వర్లు, పిండి వెంకటేశ్వర్లు, ఇట్టేబోయిన మల్లికార్జున్,గాదారి కొమ్మలు, ఉప్పలయ్య, నరహరి, సారంగపాణి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి




### క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, జనవరి 7 మేజర్ న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో రాణించినట్టే క్రీడలలో ప్రతిభతో రాణించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నాలుగు మండలాల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని కేల్ ఉత్సవ్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఆర్ పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మొకిరాల మధువంశీకృష్ణ క్రీడాకారులకు టీ షరట్స్ లను స్పాన్సర్ చెయ్యగా ఆ టీ షరట్స్ లను ఎమ్మెల్యే క్రీడాకారులకు అందజేశారు. క్రీడలకు వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. వేల్పుల రాజ్






కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని, క్రమశిక్షణతో చదువుకుంటూ క్రీడల్లో పాల్గొనాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయని, అన్నారు. క్రీడలు కూడా భాగమే అని, చదువు ద్వారా ఆటల ద్వారా కన్న తల్లిదండ్రులు లకు గొప్ప పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొకిరాల మధువంశీ కృష్ణ, గంగాధరి రాజు, ఏబీవీపీ విభాగ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, సిఐ డి మల్లేష్ యాదవ్, జిల్లా యువజన శాఖ క్రీడా అధికారి చిర్రా రఘుగౌడ్, మండల వైద్యాధికారి మౌనిక, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హమాలి కార్మికుల వంటవార్పు

చిట్యాల, జనవరి 7 మేజర్ న్యూస్: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్లై హమాలి కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా హమాలి కార్మికులు వంట వార్పు తో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం హమాలి కార్మిక సంఘం నాయకుడు సరిగొమ్ముల సురేష్ మాట్లాడుతూ పెరిగిన సివిల్ సప్లై హమాలి రేట్ల జీవో ను వెంటనే విడుదల చేయాలని కోరారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలి కార్మికులకు ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచాలని అన్నారు. కొత్త రేట్ల ఒప్పందం అమలు చేయుటకు చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రపు నర్సయ్య, కట్కూరి కుమార్, దాసారపు సాంబయ్య, శీలపాక నాగరాజు, కట్కూరి శ్రీనివాస్, బండారి మధు, జన్నె సుమన్, మొలుగూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి పేరు వింటేనే కేటీఆర్ కు వణుకుపుడుతుంది

స్టేషన్ ఘనపూర్, జనవరి7,మేజర్ న్యూస్(సూర్య):సీఎం రేవంత్ రెడ్డి పేరు వింటేనే కేటీఆర్ కు వణుకుపడుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ అన్నారు.మంగళవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో విలేకర్లతో సతీష్ మాట్లాడారు.సీఎం పేరు వినగానే గుండెల్లో గుబులు పుట్టి గజగజ వణుకుతున్న కేటిఆర్ ఏ తప్పు చేయకపోతే ఎసిబి అధికారుల విచారణకు హాజరు కావాలని చెప్పినప్పుడు ఒంటరిగా వెళ్లకుండా లాయర్లను తీసుకువెళ్లినప్పుడే ఆయన బాగోతం రాష్ట్ర ప్రజలకు అర్థం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. పైకి మేకపోతూ గంభీర్యం ప్రదర్శిస్తున్న తెరాస పార్టీ వాళ్ళు చేసిన అవినీతి ఇన్నీ రోజులు బయటకు రాకపోవడంతో నీతులు వల్లించాలరన్నారు.బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కార్ రేస్ తో ప్రపంచ దేశాల్లో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచాలని చెప్పి ఈ రోజు ఫార్ములా ఈ కార్ల ఎలక్టోరల్ బాండ్ల ద్వార 41 కోట్ల రూపాయలు వాళ్ళ దగ్గర చందాలు తీసుకొచ్చుకొని వాళ్లకు మేలు చేసే విధంగా ఈ పథకం పెట్టారని పేర్కొన్నారు.వందల కోట్లు రూపాయలు తెలంగాణ ప్రజల



సొమ్ము దోచుకోవడానికి కేటీఆర్ ప్రయత్నం చేశాడని దాన్ని అడ్డుకున్నందుకు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు సిగ్గు చేటన్నారు. కేటీఆర్ సిగ్గు శరం ఉంటే ఏసీబీ విచారణకు సహకరించాలన్నారు. కోర్టు ఏసీబీ అధికారులను కేటీఆర్ ను అరెస్టు చేయొద్దని చెప్పింది కానీ విచారణ చేయొద్దని చెప్పలేదని అన్నారు. నీవు చేతకాని దద్దమ్మవని కనీసం నీ ఇంట్లో ఉండే ఆడ కూతురు కవిత కు ఉన్న ధైర్యం నీకు లేదని ఇన్ని రోజులు సీఎం రేవంత్ రెడ్డిని పట్టుకొని నీవు మొగోనివి ఐతే రా అంటివి కదా అసలు నీవు మొగోనివో కాదో ఇప్పుడు తేలిపోయిందని ఎద్దేవా చేశారు.ఆడ కూతురైన కవిత ధైర్యంగా 150 రోజులు తీహార్ జైల్లో ఉంది కాని నీవు ఆడపిల్ల కన్నా అద్వాన్నమని కేటీఆర్ ను సతీష్ విమర్శించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా,జిల్లా నాయకులు మామిండ్ల శ్రీనివాస్, శివునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నీలారాములు, జంపాల శ్రీనివాస్,కొండా వేణు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు నీల మహేష్,మైదాసు సాంబరాజు, కాసర్ల రాహుల్,బూర్ల చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేల,నీటి సంరక్షణ పై వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ




కేసముద్రం,జనవరి 7, మేజర్ న్యూస్ (సూర్య): నీరు,భూమి యాజమాన్య శిక్షణ, పరిశోధన సంస్థ ( వాలంటరీ ) రాజేంద్ర నగర్,హిమాయత్ సాగర్ హైదరాబాద్,శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం రైతు వేదికలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు, రెండు రోజుల శిక్షణలో భాగంగా వాలంటరీ డైరెక్టర్ హైదరాబాద్ విజయ గౌరీ, మహబూబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల,వాలంటరీ ఏడీఏ ఏ.సునీత,ఏఓ ఎస్ అన్నపూర్ణ, నెటాఫిమ్ డీజీఎం ఏ ఎస్ సుబ్బా రావు,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న అధ్యక్షతన నేల, నీటి సంరక్షణ మీద శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు.అదే విధంగా ఉపరపల్లి గ్రామం రైతు వేదికలో రైతులకు నేల, నీటి సంరక్షణ యాజ మాన్య పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షా దారిత ప్రాంతాలలో నేల,నీటి సంరక్షణ పద్ధతులు,డ్రిప్ ఇరిగేషన్, స్పింకులర్ల ఇరిగేషన్ వాడకము,వర్షపు నీటిని నిలువ చేసే పద్ధతులు, నీటి కుంటలు,మల్చింగ్ విధానము, చిన్న చెక్ డ్యాం లతో వర్షపు నీటి సంరక్షణ,బావులలో నీటిమట్టం పెంపుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీరు,భూమి సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తల మీద, వరి సాగులో నీటిని ఆదా చేసే పద్ధతులు, మెట్ట పంటలలో బిందు,తుంపర సేద్యం వలన కలిగే ప్రయోజనాల గురించి శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమం జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు రెండు రోజులు ఇవ్వనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయనిర్మల తెలిపారు. అదేవిధంగా, పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతుల మీద వారు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఏఓ ఆఫీస్ సాంకేతిక వ్యవ సాయ అధికారి రాజు, జిల్లాలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా బహుకరించిన అమ్మఆదర్శ పాఠశాలకమిటి చైర్మన్ స్వరూప మోహన్



నెల్లికుదురు జనవరి7 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనిబడి తండా చివారు వరంబండ తండాలోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మౌలిక సదుపాయాలలో భాగంగా అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భూక్య స్వరూప మోహన్ 6000 విలువగలబీరువాను సోమవారంకాంప్లెక్స్ హెడ్మాస్టర్ మంగతాయి చేతుల మీదుగా పాఠశాల కింద చేశారు.అనంతరం కాంప్లెక్స్ హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలకు ఉపయోగకరమైన బీరువాను అందించినందుకు స్వరూప మోహన్ లను అభినందించారు.బీరువా అందజేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల దేవేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాగి రమేష్,ఉపాధ్యాయులు రాజశేఖర్,సి అర్ పి కవిత,ఉపాధ్యాయుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడిగా కంబాలపల్లి సత్యనారాయణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 7,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడిగా కంబాలపల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు, సభ్యుల మధ్య ఈ ఎన్నిక జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడం జరుగుతుందని, సాంస్కృతిక సారథి కళాకారుల సంక్షేమం కోసం పనిచేయడం జరుగుతుందని, నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తామని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికిఈ సందర్భంగా కంబాలపల్లి సత్యనారాయణ, కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక అనంతరం సత్యనారాయణను, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, సాంస్కృతిక సారథి సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు కొమురే వెంకన్న, గద్దె రాంనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్, మునికుంట్ల ఐలేష్, బండ వెంకన్న, జిన్నా, ఉప్పరి సురేష్, బక్కి యాది, దేశెట్టి ప్రవీణ్, కందుకూరి అనిల్, దర్శనం యుగంధర్, ఆరేపల్లి నరేష్, పాష, సట్ల అంజలి, డాంగి రోజా, వజ్జా రాజ్యలక్ష్మి, పోతు అశ్విని, చెడుపాక కవిత, ఈసం సింధుజా, కోదుమూరి కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్టియు ఆశా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండారి మంజుల



**మంజులను సన్మానించిన ఆశా వర్కర్లు**

పరకాల రూరల్ జనవరి 7 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర బిఆర్టియు ఆశ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండారి మంజుల ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. వారి ఎన్నిక పట్ల పరకాల మరియు రాయపర్తి పిహెచ్సి పరిధిలోని ఆశా వర్కర్లు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆశా వర్కర్లు మందులను నడికుడ మండలం రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాల్లో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి అధ్యక్షులు పి సునీత. లలిత .రమ.శైలజ .నిర్మల .రమాదేవి.సౌందర్య.పిహెచ్ సీ అశాస్. పాల్గొనడం జరిగింది.

# నర్సంపేట ఐఎంఏ మీ నిర్ణయం మార్చుకోవాలి



### నర్సంపేట ఐఎంఏ మీ నిర్ణయం మార్చుకోవాలి

### ఐ ఎం ఏ పెంచిన ఓపి మరియు మత్తు డాక్టర్ల ఫీజులను

### వెంటనే విరమించుకోవాలి.

నర్సంపేట, జనవరి 7, మేజర్ న్యూస్ (సూర్య):ఈరోజు నర్సంపేట పట్టణంలోని సిపిఐ (ఎం-ఎల్) పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ (ఎం-ఎల్) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఐఎంఏ డాక్టర్లు గత రెండు రోజుల క్రితం సమావేశమై ఓ పి సేవలకు 300 రూపాయల నుండి 400కు రూపాయలకు మత్తు డాక్టర్ల ఫీజు 2000 రూపాయల నుండి 2500 రూపాయలకు పెంచాలని నిర్ణయం చేయడం జరిగినది. ఇది నర్సంపేట ప్రాంత ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఉన్నది. ఇప్పటికే నర్సంపేట పట్టణంలోని డాక్టర్లు హాస్పిటల్ యాజమాన్యాలు ఆర్ఎంపీ డాక్టర్లతో రహస్య ఒప్పందాలు చేసుకొని వైద్యం కోసం వచ్చిన పేషంట్ల నుండి ఓ పి ఫీజు కింద 300 రూపాయలు టెస్టుల పేరుతో ఒక పేషెంట్ నుండి 1500 నుండి 2000 రూపాయలు ఒకవేల పేషంటును గనుక హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకుంటే ఒక రోజుకు బెడ్ చార్జ్ కింద 3000 నుండి 5000 రూపాయలు డాక్టర్ ఫీజు నర్స్ ఫీజు మెయింటెనెన్స్ ఫీజు ఇలా అనేక రకాలుగా చార్జీలు వేసి రోగి నుండి ఒక రోజుకు వేళల్లో గుంజు వేయడం జరుగుతున్నది. దానికి తోడు తమకు నచ్చిన మెడికల్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని, తమ ఇష్టానుసారమైన ఎమ్మార్పీ రేట్లను మందులపై ముద్రించుకొని, సుమారుగా ఒక పేషెంట్ నుండి మందులపైన మూడు వేల నుండి 5వేల ఐదువేల రూపాయల వరకు లాగటం జరుగుతున్నది. అలాగే చిన్న ఆపరేషన్ నుండి మొదలుకొని డెలివరీ గర్భసంచి ఆపరేషన్లకు 30 నుండి 50, 60 వేల వరకు రూపాయలు పేషెంట్ నుంచి లాగేసుకోవడం జరుగుచున్నది. నర్సంపేట పట్టణంలోని హాస్పిటల్లలోఎలాంటి కనీస సౌకర్యములు లేకుండానే కార్పోరేట్ స్థాయిలో ఫీజులను లాగి వేస్తూ ఉన్నప్పటికీ దీనిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం జరుగుచున్నది. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వం నుండి తీసుకున్న పర్మిషన్ కు విరుద్ధంగా తమ నర్సింగ్ హోమ్ లను నడుపుతూ రోగుల నుండి లక్షల రూపాయల్ని సొమ్ము చేసుకోవడం జరుగుచున్నది. మరోవైపున ఇప్పటికే నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లలో హాస్పిటల్లో తీసుకుంటున్న ఫీజులు ఆకాశాన్ని అంటి ఉన్నప్పటికీ, మరోవైపున మళ్లీ ఓ పి తదితర చార్జీలను పెంచి పేషంట్ల నుండి ఇష్టానుసారంగా దోపిడి చేయుటకు నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు సిద్ధపడుతున్నారు. కావున నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు ఇప్పటికైనను పునరాలోచన చేసి ఓపి మత్తు డాక్టర్ల మరియు తదితర సేవల కోసం పెంచే ఫీజులను విరమించుకోవాలని కోరుతున్నాము. అలాగే సంబంధిత అధికారులు నర్సంపేటలోని నర్సింగ్ హోమ్ లలో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న హాస్పిటల్స్ పైన, డాక్టర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ సమావేశంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్, కామ్రేడ్ రామచందర్, కామ్రేడ్ బర్ల గౌరయ్య పాల్గొన్నారు.

# స్టడీ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సాయి తేజ



పరకాల రూరల్ జనవరి 7 మేజర్ న్యూస్:తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరమ్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఈ నెల 4వ తేదీన జరిగిన సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో నడి కూడ మండలం కౌకొండ గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పూరేళ్ళ సాయితేజ తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. ఈ నెల 21న హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు హనుమకొండ జిల్లా నుండి ఎంపికయ్యారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్, సోషల్ స్టడీస్ గైడ్ టీచర్ సాంబరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లితండ్రులు, కౌకొండ గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ గోల్కొండ అరుణ, విద్యార్థి తల్లిదండ్రులు పూరెళ్ళ రాజయ్య మంజుల, సాయికిరణ్, గ్రామ నాయకులు మేకల చిరంజీవి, మేకల రఘుపతి, ప్రశాంత్, అనిల్, అంగన్వాడి టీచర్లు కమ్రూన్, తదితరులు పాల్గొనీ విద్యార్థిని అభినందించారు.

### జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ ను హత్య చేసిన దోషులను

### కఠినంగా శిక్షించాలి

### డిఎంజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్



నెల్లికుదురుజనవరి 7 మేజర్ న్యూస్ (సూర్య)అవినీతి వెలికి తీసి వార్తలు అందించిన ముఖేష్ చంద్రకర్ హత్య అత్యంత హేయమైన చర్య అని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోవిలేకరులతో ఆయన మాట్లాడుతూచత్తీస్గఢ్ రాష్ట్రంలో జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య ను డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ (%ణవీజీఖ%)రాష్ట్ర కమిటీ తీవ్రంగాఖండిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముకేశ్ చంద్రకర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్. అవినీతి,గిరిజన సమస్యలపై వార్తలు రాశారు. 'బస్తర్ జంక్షన్'ను నడుపుతున్నారని తెలిపారు.అవినీతిని వెలికి తీసినందుకు ముకేశ్ చంద్రకర్ ను హత్య చేయడం అంటే ప్రజాస్వామ్యం ను చంపినట్లే అవుతుందని అన్నారు.హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇలాంటి దుర్ఘటనలను జర్నలిస్ట్ లు,ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,మేధావులు తీవ్రంగా ఖండించాలని కోరారు.

# హెచ్పిసిఎల్ లారీ ఆజార్డ్ యూనియన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా వంగ కిరణ్.



కమలాపూర్ జనవరి 7 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం కేంద్రంలోని హెచ్పీసీఎల్ గ్యాస్ ప్లాంట్, లారీ ఆజార్డ్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి కమిటీ నూతన అధ్యక్షుడిగా గూడూరు గ్రామానికి చెందిన వంగ కిరణ్ ను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడిగా లోగిని రాము, ప్రధాన కార్యదర్శి రజిని బాబు, కార్యదర్శి తిరుపతి రెడ్డి, క్యాషియర్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ లను, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీ గౌరవ అధ్యక్షులుగా జమలాపురం సాంబారావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ అధ్యక్షులుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకుగాను సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపాడు.

## నిర్లక్ష్యపు డ్రైవింగ్ వద్దు! కుటుంబమే ముద్దు !!

**- వాహనదారులు మనకోసం మన కుటుంబం ఎదురుచూస్తుందని గమనించాలి**

**- వాహనానికి పూర్తి ధ్రువపత్రాలు ఉండేలా చూసుకోవాలి**

**- రాంగ్ రూట్ లో వెళ్తే కఠిన చర్యలు తప్పవు**

**- దళిత బంధు వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకుని ఉండాలి**

**- సిఐ హరికృష్ణ**






కమలాపూర్ జనవరి 7 మేజర్ న్యూస్ సూర్య :- వాహనదారులు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు క్షేమంగా తిరిగి రావాలని కోరుకునే కుటుంబ సభ్యులు ఉంటారని గమనించి వాహనాన్ని డ్రైవ్ చేయాలని సిఐ హరికృష్ణ వాహనదారులను కోరారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ బస్టాండ్ కూడలిలో కమలాపూర్ పోలీసులు, తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ హరికృష్ణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి డ్రైవ్ చేయాలని, కార్ ఉన్న వారు సీట్ బెల్ట్ పెట్టుకుని డ్రైవ్ చేస్తే సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాణాలు పాటించకపోవడం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుని శారీరకంగా హాని కలిగించడమే కాకుండా మానసిక క్షోభకు గురిచేస్తూ కుటుంబాలకు ఆర్థిక భారాలకు దారితీస్తుందని తెలిపారు. గూడూరు క్రాస్ నుండి కమలాపూర్ బస్ స్టాండ్ వరకు విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి కాబట్టి వాహనదారులు ఎవరు కూడా రాంగ్ రూట్ లో వెళ్లకూడదని రోడ్డు భద్రత చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. కమలాపూర్ మండలంలో ప్రధానంగా దళిత బంధు వాహనాలు ఎక్కువగా ఉన్నాయని,చాలా వరకు వాహనాలకు ఇన్సూరెన్స్ లేదని దళిత బంధు వచ్చి సంవత్సరాలు గడుస్తున్న ట్రాక్టర్ లకు నంబర్ ప్లేట్ పెట్టించకపోవడం చట్ట విరుద్ధమన్నారు. కొద్ది రోజుల క్రితం స్పెషల్ డ్రైవ్ చేసి నంబర్ ప్లేట్ లేని వాహనాలకు నంబర్ వేయించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కళాకారులు పాల్గొన్నారు.

# ఐఎంఎ మీ ఆలోచన మార్చుకోవాలి




**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలి**

**ఓపి అనస్థీషియా ఫీజు పెంపు ఆలోచన వెనకకు తీసుకోవాలి**

**నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రుల ముందు సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం**

**సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్**

నర్సంపేట, జనవరి 7, మేజర్ న్యూస్ (సూర్య): వైద్యం పేరుతో నర్సంపేట పట్టణంలో ప్రయివేట్ హాస్పటల్స్ చేస్తున్న దోపిడీలో భాగంగా ఓపి, అనస్థిషియా ఫీజులు పెంచడం జరిగిందని ఈ ఆలోచనను వెనుకకు తీసుకోవాలని లేకపోతే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై ఆందోళనలు చేపడతామని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ హెచ్చరించారు,సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ సమావేశం ఇప్ప సతీష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.దీనికి ముఖ్య అతిధిగా హాజరైన హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పటల్స్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కనీస నిబంధనలను పాటించకుండం , ధనార్జిని ధ్యేయంగా పనిచేస్తున్నాయని. వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చిన పెషేంట్ల ని నిలువు దోపిడీ చేస్తున్నారని. ఇష్టానుసారంగా టెస్ట్ పరీక్షలు, స్కానింగ్, అడ్మిట్ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి పాటించడం లేదని, కొన్ని హాస్పిటల్స్ లో నోటీసు బోర్డులో డిస్ప్లే చేసినప్పటికీ ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు కొన్ని ప్రవేట్ హాస్పిటల్స్ పిఆర్వోలను పెట్టుకుని ఆర్ఎంపీల దగ్గరికి వెళ్లి మా హస్పటల్స్ కు మీ దగ్గరికి వచ్చే పేషంట్లను పంపిస్తే మీకు కమిషన్ అందిస్తామని చెప్పి ఆర్ఎంపీల ద్వారా వచ్చిన పేషెంట్ల దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ మేనేజర్ల పేర్లతో నిర్వహణ చేస్తున్నారని వాటికి ఎలాంటి గుర్తింపు లేదని హస్పటల్ నిర్వహణకు ఉండవలసిన బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ పార్కింగ్ స్థలాలు లేవని వాహనాలను రోడ్లమీదనే పార్కింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు, అవసరం లేకున్నా టెస్టుల పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని హాస్పటల్లోనే మెడికల్ షాపు నిర్వహించడం వల్ల డాక్టర్లు రాసిన కంపెనీ మెడిసిన్స్ మా హాస్పిటల్ లోనే తీసుకోవాలని ఒత్తిడి తేస్తు హాస్పటల్ కి ఆపదలో వచ్చే పేషెంట్ల దగ్గర నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఇవన్నీ జరుగుతున్న వైద్య శాఖ అధికారులు పట్టించుకోనట్టు వ్యవహారిస్తున్నారని అన్నారు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులకు సహకరిస్తు ప్రైవేటు హాస్పిటల్స్ వారు చేస్తున్న దోపిడీ లో భాగస్వామ్యం అవుతున్నారని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు హాస్పటల్ లపై చర్యలు తీసుకోకపోవాలని, ఆలోచన ఓపి ఫీజు పెంచడం ఆలోచన విరమించుకోవాలని లేకపోతే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, ఎండీ ఫరిదా వజ్జంతి విజయ,బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నర్సింహా రాములు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గుట్కా వ్యాపారులు అరెస్ట్



వరంగల్ ప్రతినిధి జనవరి7 మేజర్ న్యూస్ ( సూర్య)ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా గుట్కా విక్రయాలు జరుపుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం వరంగల్ ఇంతేజార్గంజ్ పరిధిలోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మొత్తం రూ. 16,200 విలువ చేసే గుట్కా స్వాధీనం చేసుకున్నారు.దాడి పూర్తయిన తర్వాత నిందితులను తదుపరి చర్యల కోసం ఇంతేజార్గంజ్ పోలీసులకు అప్పగించారని టాస్క్ ఫోర్స్ సీఐ బాబులల్ తెలిపారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

**-అబార్షనలపై నిఘా ఉంచాలి**

**-మతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ సారంగం.**



కురవి, జనవరి 7,మేజర్ న్యూస్ (సూర్య ):సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం అన్నారు. మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలకు ప్రోత్సహించాలని గర్భిణీ స్త్రీలను,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గత నెలలో జరిగిన అబార్షన్ల పై సమీక్షించి క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు మొదటి కాన్పులో ఆడపిల్లలు ఉండి రెండోసారి గర్భం దాల్చిన వారిపై గట్టి నిఘా ఉంచాలని ఆయన అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ కేసులను వంద శాతం పూర్తి చేసి వ్యాధి నిరోధక టీకాలను చేయాలని ఆయన సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయిస్ హమాలీల సమ్మె విరమణ.



కేసముద్రం,జనవరి 7, మేజర్ న్యూస్ (సూర్య): గత ఏడు రోజులుగా సివిల్ సప్లై హమాలీలు చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనను విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయిస్ హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి హమాలీ రేట్ల ఒప్పందం అమలు చేస్తూ వెంటనే జి.ఓ. విడుదల చేయాలని, జనవరి 1 నుండి ఈ రోజు వరకు 7 రోజులు జరిగిన రాష్ట్ర వ్యాపితంగా సమ్మెను కొనసాగిస్తుండగా మంగళవారం ఎర్ర మంజిల్ లోని జలసౌధ ఇరిగేషన్ శాఖ రాష్ట్ర కార్యాలయం లో పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, తదితరు లతో కూడిన ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో అక్టోబర్ 4న జరిగిన వేతన ఒప్పందం ప్రకారం హమాలీ రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ మంత్రి గారికి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ 2 రోజుల్లో జి.ఓ.ను విడుదల చేస్తామని దానికి అనుగుణంగా సమ్మెను విరమించాలని కోరినారు. అక్టోబర్ 4న జరిగిన ఒప్పందంలో భాగంగా పెరిగిన హమాలీ రేట్ల బకాయిలను చెల్లించాలని కోరగా చెల్లిస్తామని అదే విధంగా స్వీపర్లకు, హమాలీలకు యూనిఫాం కుట్టుకూలితో సహ చెల్లిస్తామని,బోనస్‌ను రూ.7500లు చెల్లించేందు కు నిర్ణయం తీసుకు న్నామని,దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటు బాక్సు రూ.900లకు పెంచిన అగ్రిమెంట్ ప్రకారం ఇస్తామని హమాలీలు ఆందోళన చెందొద్దని మంత్రి విజ్ఞప్తి మేరకు కార్మిక సంఘాల నాయకులు సమ్మెను విరమించారు.గత 7 రోజులుగా ఐక్యంగా సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన సివిల్ సప్లయిస్ హమాలీ సోదరులకు, సహకరించిన అధికారులకు మంద భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం ధర్నా




**-ప్రజా సమస్యలపై సిపిఎం నిర్విరామపోరాటం**

**-సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు**

కురవి, జనవరి 7,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రజా పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీనిచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, ఆయన అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం కురవి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం ప్రతినిధి వర్గం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజుమాట్లాడుతూ గ్రామాల్లో రేషన్ కార్డులు, పెన్షన్లు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మీ , వ్యవసాయ కూలీలకు సహాయం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిఆయన అన్నారు . ఇల్లు ఇళ్ల స్థలాలువెంటనే ఇవ్వాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యాస్ సబ్సిడీ కరెంట్ సబ్సిడీ కూడా పరిమితంగా కొంతమందికి అందుతుందని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ పేరుతోకేవలం కొందరికే డబ్బులు జమచేసి మిగిలిన రైతులకు వర్తింప చేయలేదని ఆయనఅన్నారు. అర్హులైన వారందరికీ వెంటనే రుణమాఫీ పథకం అమలు చేయాలని ఆయన అన్నారు. రైతు భరోసా రైతులకు 15 వేల రూపాయలు సంవత్సరానికి అందివ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేసి, పాతవారికి సంవత్సరం పాటు పెంచిన పెన్షన్లను కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం అవుతుందని ఆయన అన్నారు. గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలమీద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించిందని ఆయన అన్నారు. సి పి ఎం పార్టీ ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను గుర్తించిప్రజా సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా సిపిఎం పార్టీ నిర్విరామ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం మెడలు వంచి ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సిపిఎం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, నల్లపు సుధాకర్, కడియం సత్యం, పిట్టల వెంకన్న ,నాలం వెంకన్న, పోతుగంటి మల్లయ్య, గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య ,రాయల మనోహర్, జక్కుల మల్లయ్య, మాలోతు కిషన్ నాయక్ ,దుస్సా వెంకన్న, కొండ బత్తుల వెంకన్న, కొమ్ము మల్లయ్య, గొల్లపల్లి కృష్ణ, యాతం శ్రీనివాస్, అనిల్, వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పెండింగ్ వేతనాలు, 51 జీవోను రద్దు చేయాలని**

**ఎంపీడీవోకి వినతిపత్రం.**

కొత్తగూడ, జనవరి 07 (మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎంపీడీవో కు అందించారు.గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని,2వ పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలి, జీవో 60 ప్రకారం వేతనాలు కేటగిరిల వారిగా చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిరి వారిగా కొనసాగించాలి , కరోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి,అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని,పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, ఈఎస్ఐ ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి వారికి కూడా వేతనాలు చెల్లించాలి. గ్రామ పంచాయతీలకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధ్యక్షుడు కల్తీ రమణయ్య,ఈర్ప శీను , సుమన్, వేణు మరియు జిల్లా నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న ముస్కు రమేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాపయ్య ,వెంకటేష్ , జలంధర్ చారి ,ధర్మయ్య, రామయ్య పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి ఒక వరం




**అర్హులైన వారందరికీ**

**సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

మొగుళ్లపల్లి జనవరి 7 మేజర్ న్యూస్ (సూర్య )ఆడబిడ్డ లకు కళ్యాణ లక్ష్మి ఒక వరమని ,అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ఏకైక లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 36 మంది కళ్యాణలక్ష్మీ మరియు షాదీముబారక్ లబ్దిదారులకు రూ.36,04,176 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో అర్హులైన వారికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేక, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నా రాష్ట్రాన్ని పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు రోజుకు 18 గంటల కష్టపడుతున్నట్లు తెలిపారు.

**యంజేపీ స్కూల్ లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ**

మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి ఎదుర్కొంటున్న సమస్యలను విని, వాటిని త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా నీటి సమస్య ఉందని విద్యార్థులు తెలుపగా, మిషన్ భగీరథ డీఈఈ సంధ్య కు ఎమ్మెల్యే ఫోన్ చేసి మిషన్ భగీరథ నీటిని రెగ్యులర్ గా ఇచ్చేలా చూడాలని కోరారు. అనంతరం ఈడబ్ల్యూఐడీసీ ఏఈ జీవన్ కు ఎమ్మెల్యే ఫోన్ చేసి స్కూల్లో స్టూడెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ఎస్టిమేట్స్ లను ఈరోజే వేసి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, తక్కలపల్లి రాజు, సంపెల్లి నర్సింగరావు, బోల్లపల్లి రాములు, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి



**- యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్ద బోయిన వీరబాబు**

మరిపెడ,జనవరి 07,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్ద బోయిన. వీరబాబు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంఈఓ గాదే అనిత దేవికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని యు ఎస్ ఎఫ్ ఐ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంతో పేద, మధ్యతరగతి చెందిన విద్యార్థినీ,విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఖమ్మం, వరంగల్ ,సూర్యాపేట తదితర జిల్లా కేంద్రాల నుండి పాఠశాలలకు రావడంతో వారు సమయపాలన పాటించటం లేదన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి పిల్లలని ఉన్నతమైన స్థాయికి ఎదిగేలా విద్యను బోధించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు.వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో అర్హులైన విద్యార్థు లకు విద్య అందని ద్రాక్షల మిగిలిందని వాపోయారు.ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ మరిపెడ మండల నాయకులు యశ్వంత్ సందీప్ కుమార్ సన్నీ అనీలు కిరణ్ మోహన్ అఖిలేష్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి తలుచుకుంటే కాంగ్రెస్ లేకుండా**

**కనుమరుగవుతుంది**

**బిజెపి జిల్లాఎగ్జిక్యూట్ మెంబర్ చందు రాజు**

**కాంగ్రెస్ పార్టీ దుండగుల దాడిని తీవ్రంగా**

**ఖండిస్తున్నాం**

**నెల్లికుదురు మండల శాఖ**



నెల్లికుదురు జనవరి 7మేజర్ న్యూస్(సూర్య) భారతీయ జనతా పార్టీ తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందనిబిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ చందు రాజు యాదవ్ అన్నారు.సోమవారంమండల శాఖ ఆధ్వర్యంలో చందురాజుయాదవ్ విలేకరులతోమాట్లాడుతూ హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ ప్రధానకార్యాలయంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన దుండగులుదాడిచేయడానికితీవ్రంగాఖండిస్తున్నామని అన్నారు.గాంధీభవన్ లేకుండా చేయడానికి మా మండలంలోని 5000 మందికార్యకర్తలు చాలని,రాజ్యాంగంపై గౌరవంతోతగ్గుతున్నామని అన్నారు.ఈ కాంగ్రెస్ దాడి పైఈ చర్య పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని,లేనట్లయితేనిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వారితోమండల కార్యదర్శి దుస్స యాకయ్య,డీజే వైఎం నాయకులుపెరుమండ్లశివ సాయి గౌడ్,తదితరులు ఉన్నారు.

## శబరిమల కు బయలుదేరిన

## అయ్యప్ప స్వాములు



వరంగల్ ప్రతినిధి జనవరి7 మేజర్ న్యూస్(సూర్య)అయ్యప్ప స్వాములు అయ్యప్ప దీక్ష ముగించుకొని నగరంలోని రంగశాయి పేటకు చెందిన అయ్యప్ప మాల దారులు మంగళవారం శబరిమల కి బయలుదేరారు.రంగశాయిపేట ప్రాంతానికి చెందిన స్వాములు 41 రోజులు దీక్ష ముగించుకొని రంగసాయిపేట లోని రామాలయం, మహంకాళి ఆలయం,భవాని శంకర ఆలయం, రామలింగేశ్వర ఆలయాల్లో ఇరుముడులు కట్టుకున్నారు. అనంతరం రైలు ప్రయాణం ద్వారా శబరిమల కి బయలుదేరారు.ఈ కార్యక్రమంలోబజ్జూరి నెలరాజు, గొల్లపెల్లి సుదర్శన్,రాజశేఖర్ మిరియాల శీను,కటకం రంజిత్,ఈశ్వర్,సంతోష్, దత్తు సత్యనారాయణ ఈశ్వర్ సాయి ప్రభాకర్ మహేందర్ పెద్ద రాజన్న పాల్గొన్నారు.

**మానుకోట ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను విజయ వంతం చేయాలి.**

**ఉద్యమ కారుల ఫోరం కొత్తగూడ మండల అధ్యక్షుడు బోనాల ప్రవీణ్ చారి**



కొత్తగూడ, జనవరి 07 (మేజర్ న్యూస్ (సూర్య) ఈ నెల 19వ తేదీన మానుకోటలో జరిగే ఉద్యమ కారుల ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయాలని ఉద్యమ కారుల ఫోరం(%ఖఖీ%) కొత్తగూడ మండల అధ్యక్షుడు బోనాల ప్రవీణ్ చారి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అడ్డుపడిన సీమాంధ్ర నాయకులను మనుకోటకు రాకుండా ఏవిదంగా అడ్డుకుని ఉద్యమకారులు ఐక్యంగా ఏవిదంగా ఉన్నారో అలాగే మన ఆత్మగౌరవం ,సంకేమం, కోసం ఉద్యమకారులందరు ఐక్యంగా జాతరాలగా మానుకోటకు తరలి వచ్చి ఆ రాళ్లను ముద్దాడి రావాలని పిలుపునిచ్చారు, ఆనాటి ఉద్యమ సమయంలో ప్రతి ఇంటి నుంచి ఏ విధంగా వచ్చారో ఈ యొక్క ఉద్యమ కారుల ఆత్మగౌరవ యాత్ర కు కూడా ప్రతి ఇంటి నుండి ఒకరుగా, లక్షలాదిగా తరలి వచ్చి ఈ యాత్ర ను విజయవంతం చేయాలని అన్నారు ఈకాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫేస్టో లో పెట్టిన 250 గజాల స్థలం, జార్కండ్ తరహాలో పెన్షన్ సౌకర్యం 25000/, ఉద్యమకారుల కు గుర్తింపు కార్డులు,10వెల కోట్లతో సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే గత పది సంవత్సరాలు గా తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకున్న నాధుడే లేడని ప్రభుత్వం ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు.ఉద్యమ కారులు ఎవరూ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారి మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు

**జనవరి 12న సంక్రాంతి ముగ్గుల పోటీలను జయప్రదం చేయండి**

**మామిండ్ల సాంబలక్ష్మి పెరుగు కుమార్**

మహబూబాబాద్ టౌన్, జనవరి 07, మేజర్ న్యూస్(సూర్య):భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 12 ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ ముందు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనదలచిన వారు తమ యొక్క పేర్లను ఫోన్ ద్వారా మరియు ఆరోజు వచ్చి పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఎవరి రంగులు వారే తెచ్చుకొనగలరు న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం , 12వ తేదీన జరిగే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పాల్గొంటారు.ప్రథమ బహుమతి 5016,ద్వితీయ బహుమతి 3016,తృతీయ బహుమతి 2016,నాలుగవ బహుమతి 1016 మరియు కన్సోలేషన్ బహుమతులు కలవు పాల్గొన్న వారందరికీ బహుమతులు ఇవ్వబడును.మరిన్ని వివరాలకు 9866479666 9959343360 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# పేదల సమస్యలను పరిష్కరించాలి




**- అల్వాల వీరయ్య డిమాండ్**

**- తహసీల్దార్ కు వినతి పత్రం అందచేత**

మరిపెడ,జనవరి 07,మేజర్ న్యూస్(సూర్య):పేదల వెదురుకుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ నాయకులు ధర్నా చేసి అనంతరం తహసీల్దార్ సైదులుకు వినతి పత్రం అందజేసి ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉల్లేపల్లి, విరారం,తాళ్ళవుకల్ గ్రామాలలో 1992 భూ సీలింగ్ మిగులు భూములు చట్టం కింద దళితులకు పట్టాలిచ్చి నేటికీ విరారంలో భూములు చూపించలేదన్నారు.ఉల్లెపల్లి, తాళ్లవుకల్ గ్రామాలలో దళితులకు పట్టాలిచ్చారు కానీ భూమి చూపించలేదు అని పట్టాదారు పాసుబుక్కు పుస్తకాలు ఇవ్వకపోవడంతో రైతుబంధు రైతు భీమా నేటికి వారికి రావడం లేదన్నారు. గత పది సంవత్సరాల నుండి నూతనంగా వివాహం చేస్తున్న వారికి కొత్త రేషన్ కార్డులు గత ప్రభుత్వం ఇవ్వలేదని,ఈ ప్రభుత్వమైనా ఇస్తుందేమో అని ఆశతోటి ఎదురు చూస్తున్నారన్నారు. గుండెపుడి,ఆనేపురం, రాంపురం,చిల్లంచర్ల ఇసంపల్లి గ్రామాలలో ఆర్టీసీ బస్సులు పునర్దించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.తానంచర్ల ఆయా కట్టు రిపేర్ చేపించి ఎస్ఆర్ఎస్పి కాలువలో నీళ్లు విడుదల విడుదల చేయాలన్నారు.ఉల్లేపల్లి నుండి మన్నెగూడెం ఫ్లైఓవర్ బ్రిడ్జి ను నిర్మించి రైతులను ఆదుకోవాలని,బాల్ని ధర్మారం నుండి హైదర్ సాయిపేట వెళ్లే బ్రిడ్జి గతంలో కురిసిన వర్షానికి పూర్తిగా కూలిపోవడంతో అదే స్థానంలో మళ్లీ పునర్దించాలని గ్రామాలలో రాకపోకలు అంతర్యం కలగకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని వితంతు,వికలాంగులకు పెన్షన్ తక్షణమే పెంచి వాళ్ళని ఆదుకోవాలని, మత్స్యకారులకు గీత కార్మికులకు 50 సంవత్సరాలకి పెన్షన్ ఇవ్వాలన్నారు.దీపం పథకం కింద జీరో కరెంట్ బిల్లును అమలు చేసే విధంగా చూడాలని,గ్యాస్ సబ్సిడీ కింద ప్రభుత్వం ఇస్తానన్న 500 రూపాయలు నేరుగా వారి అకౌంట్లో జమ చేయాలన్నారు.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో పేదల కట్టుకున్న ఇళ్లకు ఇంటి నెంబర్ కేటాయించి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బాణాల రాజన్న,జిన్న లచ్చన్న, బోడపట్ల రాజశేఖర్, నల్ల బోయిన లక్ష్మారెడ్డి, కందాల రమేష్,ఎల్లమ్మ, వెంకటమ్మ, నల్లబూరు లక్ష్మారెడ్డి, ఎస్.కె షరీఫ్, వడ్లకొండ ఉప్పలయ్య,ఓర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి సమావేశంలో జిల్లా కార్మికులు






వరంగల్ ప్రతినిధి జనవరి7 మేజర్ న్యూస్(సూర్య)భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జనరల్ సమావేశంలో వరంగల్ జిల్లా కార్మికులు బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇన్చార్జి వేములకొండ సంపత్,వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న మాట్లాడుతూ వచ్చేనెల మూడవ తారీకు న కార్మికుల సంక్షేమ పథకాల సమస్యలపై అంజయ్య భవన్లో మహాధర్నా నిర్వహించాలని కార్మిక సమక్షంలో తీర్మానించారు. దీనికి రాష్ట్ర మొత్తములో ఉన్నటువంటి బి ఎన్ ఆర్ కె ఎస్ జిల్లా మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వచ్చే నెల మూడవ తారీఖు నా జరిగే మహా దన్న పై ఉద్దేశించి వరంగల్ జిల్లా నాయకులు వేములకొండ సంపత్, చిలవేరు రాజేందర్ మాట్లాడుతూ నిజమైన కార్మికులకు సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు.లేబర్ కార్డు నిజమైన కార్మికుల కు కాకుండా లేబర్ ఆఫీసులో బ్రోకర్ గళ్ళ ప్రమేయంతో వేరే వాళ్లకు చెందుతుందని ఆవేదన చెందారు. అలాగే లేబర్ ఆఫీసులో నిజమైన కార్మికులకు ఇన్సూరెన్స్ క్లైమ్స్ అందడంలో జాప్యం జరుగుతుంది అని, దానికి ప్రధాన కారణం బ్రోకర్లు అని అన్నారు. ఈ విషయంపై కార్మికుల జరుగుతున్న అన్యాయము,సమస్యల పై కామల్ల ఐలన్న సమక్షంలో జరుగుతున్న మహాధర్నా కు జిల్లా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు తెలపాలని కోరారు. అనంతరంరాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు యాదగిరి కుమారుడు ఇటీవల మరణించడం తో వారి నివాసానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.

# అంగన్వాడి సమస్యల పరిష్కారానికై ఏఐటియుసి ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్








**జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ కుమార్ మరియు పిడి లకు**

**వినతి పత్రం అందచేత.**

**సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన బాట తప్పదు**

**ఆందోళనలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్**

**సారథి రెడ్డి డిమాండ్**

మహబూబాబాద్ టౌన్, జనవరి 07, మేజర్ న్యూస్(సూర్య):అంగం వాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు ఈ ఆందోళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారథి రెడ్డి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారీశ్వరి లు మాట్లాడుతూ అంగన్వాడీలకు గౌరవ వేతనం 26వేల రూపాయలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు

సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు అందించాలని కోరారు అంగన్వాడీ టీచర్లకు టాప్స్ అందించాలని డిమాండ్ చేశారు అదనపు ఆప్స్ ని రద్దు చేయాలని కోరారు రద్దుచేసి పని భారం తగ్గించాలని కోరారు పెండింగ్లో ఉన్న ఇంటి అద్దెలు గ్యాస్ బిల్స్ తదితర బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు ఎంపీపీ ఎస్ పాఠశాలలో క్లబ్ అయినటువంటి అంగన్వాడీ సెంటర్లను ప్రభుత్వ నిర్ణయాలకు విరుద్ధంగా ఏకపక్షంగా హిస్టారికన బయటకు పంపించే చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కాభవనాలు నిర్మించి టాయిలెట్స్ త్రాగునీరు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు ఖాళీగా ఉన్నటువంటి టీచర్ ఆయా పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు సంబంధిత మంత్రి సీతక్క స్పందించి వెంటనే ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు పరిష్కరించకపోతే అంగన్వాడి లతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన బాట తప్పదని వారు హెచ్చరించారు ఈ ఆందోళన కార్యక్రమంలో చిర్రా లక్ష్మీనరసమ్మ ఎల్లారీశ్వరి లలిత సౌమ్యశ్రీ పద్మ శివమ్మ బి పద్మ సరిత భానుమతి స్వప్న మహాలక్ష్మి దాసరి కవిత రమా రాజ్యలక్ష్మి సక్కుబాయి శారద యాకలక్ష్మి పెరుగు కుమార్ వెలుగు శ్రావణ్ కేదాసు రమేష్ నక్క నాగార్జున వికాస్ వెంకటేష్ డి రమేష్ తదితరులు పాల్గొన్నారు